AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 237 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 09-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ఏదో సరదాగా
అన్నంత మాత్రాన..'



తొలగించిన ఓటర్ల
వివరాలివ్వండి

## త్వరలోనే నీ లెక్కలు బయటపడతాయ్



- ఆ లెక్కలన్నీ బయటపెడతాం: భూమనకు భానుప్రకాశ్ రెడ్డి వార్నింగ్
- భూమన హయాంలో జరిగిన అవకతవకలను బయటపెడతామన్న భానుప్రకాశ్ రెడ్డి
- స్వామివారి శేషవస్త్రం ఎక్కడికి వెళ్లిందని ప్రశ్న
- శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని మండిపాటు

కొన్ని నెలలుగా శ్రీవారి ప్రతిష్టను దిగజార్చే విధంగా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు మిగతా 2లో

## ఫేక్ డ్రామా మరోసారి
# బెడిసికొట్టింది

- విశాఖలో జరగనున్న సీఐఐ సదస్సు కోసం ముంబైలో మంత్రి లోకేష్ రోడ్ షో
- ఈ నెల 14న గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై కీలక అవగాహన ఒప్పందం
- చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే పెట్టుబడులు ఊపందుకున్నాయని స్పష్టం
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి లోకేష్ విమర్శలు కురిపించారు. జగన్ ఫేక్ డ్రామా మరోసారి బెడిసికొట్టిందని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని కుట్రపన్ని వైసీపీ అడ్డంగా దొరికిపోయిందని వ్యాఖ్యానించారు.

దోషులెవరూ తప్పించుకోలేరని ప్రభుత్వాన్ని విమర్శించడమే జగన్ పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో జగన్ ఆటలు సాగవు అని మండిపడ్డారు.

ఇదిలా ఉంటే చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని దేశంపేటలో మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారు.

దీంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దళితసంఘాలు ఈ ఘటనను ఖండిస్తూ ఆందోళనకు దిగాయి.

**చంద్రబాబు విజన్ వల్లే ఆంధ్రప్రదేశ్ కు వెల్లువలా పెట్టుబడులు**

**వచ్చే నెల నుంచి ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభం**

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం**



మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి లోకేష్ విమర్శలు కురిపించారు. జగన్ ఫేక్ డ్రామా మరోసారి బెడిసికొట్టిందని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి మిగతా 2లో

## మా దగ్గర డిజిటల్ బుక్ ఉంది.. జగన్ జోలికొస్తే సహించం



- రెడ్ బుక్‌లో పేజీలు చింపితే చిరిగిపోతాయన్న అవినాశ్
- విజయవాడ ఉత్సవాల పేరుతో కేశినేని చిన్ని దోచుకున్నారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో పేదలకు ఆనందం కరవైందని వ్యాఖ్య

అధికార కూటమి ప్రభుత్వంపై, ప్రత్యేకించి విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రెడ్ బుక్‌లో పేజీలు చింపితే చిరిగిపోతాయి, మిగతా 2లో

## శక్తివంతమైన దేశంగా అయ్యాం: ట్రంప్

నవ్వుపోదురు నాకేంటి అంటూ డొనాల్డ్ ట్రంప్ పదేపదే భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో తనపాత్రపై గొప్పగా చెప్పుకుంటున్నారు.



నవ్వుపోదురు నాకేంటి అంటూ డొనాల్డ్ ట్రంప్ పదేపదే భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో తనపాత్రపై గొప్పగా చెప్పుకుంటున్నారు. తాజాగా భారత్-పాక్ యుద్ధాన్ని మిగతా 2లో

## రష్యాపై క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని గ్రామంపై క్షిపణి దాడి జరిగింది.



మాస్కో : రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని గ్రామంపై క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో ముగ్గురు మరణించినట్లు స్థానిక గవర్నర్ ఒక ప్రకటనలో తెలిపారు.మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారని అన్నారు. మిగతా 2లో

## రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడూ ఆధారం కాదు

- న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనమిక్ క్లబ్‌లో మాట్లాడిన జెమీసన్ గ్రీర్
- రష్యా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయన్న జెమీసన్ గ్రీర్
- గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్కో నుంచి భారత్ చమురు కొంటుందన్న గ్రీర్




రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పటికీ మూలస్తంభం కాబోదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. మిగతా 2లో

ఏపీ

## రైతులు ప్రైవేటు వ్యక్తులకు పంట విక్రయించొద్దు




- పత్తి రైతులు ప్రైవేటు వ్యక్తులకు పంటను విక్రయించొద్దని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు.
- తేమ శాతం ఎక్కువుందన్న పేరుతో ప్రైవేటు వ్యక్తులు ధర తగ్గించి కోనుగోలు చేయడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని చెప్పారు.
- 'పత్తి కొనుగోళ్లలో ఏటా కొన్ని సమస్యలు వస్తుంటాయి.

పత్తి రైతులు ప్రైవేటు వ్యక్తులకు పంటను విక్రయించొద్దని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు. తేమ శాతం ఎక్కువుందన్న పేరుతో ప్రైవేటు వ్యక్తులు ధర తగ్గించి కోనుగోలు చేయడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని చెప్పారు. కేంద్ర మంత్రి మిగతా 2లో

## అడ్లూరి నాకు
# అన్నలాంటోడు

- రాజకీయాలకు మించిన అనుబంధం తమ మధ్య ఉందన్న మంత్రి
- అడ్లూరి తనకు సోదరుడి వంటి వారని వ్యాఖ్య
- అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు ఓ కీలక ప్రకటన విడుదల చేశారు.
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనకు అన్నలాంటోడని అన్నారు
- కాంగ్రెస్ పార్టీలో తమకు గత 30 ఏళ్లుగా ఉన్న స్నేహ బంధం రాజకీయాలకు మించినదేనని తెలిపారు.
- తెలంగాణ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ల మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ నిర్వహించిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే.
- ఈ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేయడం, దీనికి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియా వేదికగా వివరణ ఇవ్వడమూ విదితమే.

**అడ్లూరి లక్ష్మణ్ పై పొన్నం వ్యాఖ్యల వివాదం**

**ఇరువురినీ ఇంటికి పిలిపించుకున్న మహేశ్ గౌడ్**

**అనుచిత వ్యాఖ్యలు చేయలేదని వివరణ**

**పొన్నం క్షమాపణ చెప్పడంతో సమసిన వివాదం**

అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు ఓ కీలక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనకు అన్నలాంటోడని అన్నారు. మిగతా

"నేను ఆ వ్యాఖ్యలు చేయకపోయినా, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నాను. అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు" అని అన్నారు.



## మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రిని అవమానించారు



- మంత్రి వివేక్ ఆ వ్యాఖ్యలను ఖండించకపోగా సమర్థించినట్లు హావభావాలు ప్రదర్శించారని విమర్శ
- సమస్య త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు వెల్లడి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రంగా స్పందించారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మిగతా 2లో

## జగన్‌ను కలిసేందుకు
# వచ్చేవారిని ఎవ్వరూ ఆపలేరు

**జగన్ పర్యటనకు 18 కండిషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు**

- జగన్ నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన పోలీసుల అనుమతి
- పోలీసులు సూచించిన మార్గంలోనే పర్యటనకు వైసీపీ అంగీకారం
- ప్రభుత్వం కావాలనే అడ్డంకులు సృష్టిస్తోందన్న మాజీ మంత్రి అమర్నాథ్



వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఈనెల 9వ తేదీన మాకవరపాలెంలో చేపట్టనున్న పర్యటన రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతోంది. మిగతా 2లో

## బాధితులను కలుస్తా, నాకు అనుమతి ఇవ్వండి



- తమిళ హీరో, టీవీకే అధినేత విజయ్ వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా కరూర్ తొక్కిసలాట బాధిత కుటుంబాలను పరామర్శించారు.
- కాగా ఇప్పుడు ఆ కుటుంబాలను కలుసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.డీజీపీకి పంపిన మెయిల్‌లో విజయ్ తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలను కలుసుకోవాలని, వారికి స్వయంగా సంతాపం తెలపాలని అనుకుంటున్నట్లు విజయ్ పేర్కొన్నారు.

తమిళ హీరో, టీవీకే అధినేత విజయ్ వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా కరూర్ మిగతా 2లో

## పార్లమెంటరీ 68వ సదస్సులో
# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**కామన్వెల్త్ పార్లమెంటేరియన్ల అతిపెద్ద సమావేశంగా సిపిసికి పేరుంది.**

- ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బార్బడోస్లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సిపిసి) లో పాల్గొంటారు.
- మంగళవారం నుండి ఈ నెల 10వ తేదీ వరకు ఈ సదస్సు జరగనుంది.



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మిగతా 2లో

## శక్తివంతమైన దేశంగా అయ్యాం: ట్రంప్

తానే ఆపినట్లు మరోసారి వ్యాఖ్యలు చేశారు.అది కూడా వాణిజ్య ఒప్పందంతో ముగించినట్లు పేర్కొన్నారు. భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో ఎవరి జోక్యం లేదంటూ విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొన్నప్పటికీ ట్రంప్ మాత్రం తనదే అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.'మేం మళ్లీ ధనిక, శక్తివంతమైన దేశంగా అయ్యాం. నేను ఏడు యుద్ధాలను ముగించా. అందులో కనీసం సగం నా వాణిజ్య సామర్థ్యం, టారిఫ్‌ల శక్తితో సాధ్యమైంది. టారిఫ్‌లే లేకపోతే, కనీసం ఆ ఏడు యుద్ధాల్లో నలుగైనా ఇంకా కొనసాగేవి. భారత్, పాకిస్థాన్ నే చూసే అర్థమవుతుంది. ఇరుదేశాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. ఏడు విమానాలు కూలిపోయాయి. నేను ఏమని అన్నానో చెప్పదలుచుకోను. కానీ నా మాటలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. మేం వందల బిలియన్ల డాలర్లను సంపాదించడమే కాకుండా, టారిఫ్‌ల వల్ల ప్రపంచానికి శాంతి తీసుకువచ్చాం' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతకుముందు ఏడు యుద్ధాలను ముగించినందుకు తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'మేం శాంతి ఒప్పందాలు రూపొందిస్తున్నాం. యుద్ధాలను ఆపుతున్నాం. భారత్-పాకిస్థాన్, థాయిలాండ్-కాంబోడియా మధ్య యుద్ధాలను మేమే ఆపాం. భారత్, పాకిస్థాన్ వాణిజ్య ద్వారానే యుద్ధాన్ని ఆపా. ఇరువురి నాయకుల పట్ల నాకు గౌరవం ఉంది. కానీ మేం ఆపిన అన్ని యుద్ధాలను చూసినప్పుడు అది స్పష్టమవుతుంది.అయితే ట్రంప్ వాదనను భారత్? ఎప్పుడో తోసిపుచ్చింది. ఇరుదేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో పక్షం ప్రమేయం లేదని తేల్చిచెప్పింది. ఇరుదేశాలకు చెందిన సైన్యాల డైరెక్టర్? జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్? మధ్య ప్రత్యక్ష చర్చల తర్వాత, పాకిస్థాన్?తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరందని స్పష్టం చేసింది. అయినప్పటికీ ట్రంప్ తీరు మారడం లేదు. మరోవైపు ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న పాక్ ఇటీవలే కొత్త రాగం అందుకుంది. ఇరుదేశాల మధ్య ఘర్షణలు ఆగడానికి ట్రంప్ కృషి చేశారని ప్రకటించింది

## రష్యాపై క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

"ఉక్రెయిన్ సరిహద్దులోని షెబికిన్స్కి జిల్లాలోని మాస్లోవా ప్రిస్టన్ గ్రామం క్షిపణి దాడికి గురైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ముగ్గురు వ్యక్తులు మరణించగా, ఒకరు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపడుతున్నారు" అని గవర్నర్ వ్యాచెస్లావ్ గాడ్కోవ్ టెలిగ్రామ్‌లో తెలిపారు. ఈ దాడికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి వుంది.

### రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడూ ఆధారం కాదు

న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనమిక్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, రష్యా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్కో నుంచి పెద్ద ఎత్తున చమురు కొనుగోలు చేస్తోందని తెలిపారు.రష్యా రాయితీ ధరకు చమురును విక్రయిస్తుండటంతో గత రెండు, మూడు సంవత్సరాలుగా భారత్ అధికంగా కొనుగోలు చేస్తోందని ఆయన అన్నారు. అయితే, ఢిల్లీ ఈ చమురును కేవలం దేశీయ అవసరాల కోసం మాత్రమే కాకుండా, శుద్ధి చేసి ఇతర దేశాలకు విక్రయిస్తోందని పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే భారత్‌కు బలమైన ఆర్థిక ఆధారమని భావించలేమని, అందుకే ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేయాలని సూచిస్తున్నామని తెలిపారు.తమ ఉద్దేశాన్ని భారత్ అర్థం చేసుకోవాలని జెమీసన్ గ్రీర్ అన్నారు.

## రైతులు ప్రైవేటు వ్యక్తులకు పంట విక్రయించొద్దు

గిరిరాజ్ సింగ్‌తో సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'పత్తి కొనుగోళ్లలో ఏటా కొన్ని సమస్యలు వస్తుంటాయి. ఇప్పుడు కూడా వాటిని పరిష్కరించేందుకే కేంద్ర మంత్రితో సమావేశమయ్యాం. సీసీఐ చైర్మన్‌తోనూ పలు విషయాలు చర్చించాం. పత్తిలో 12 శాతం తేమ ఉన్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటను సీసీఐ కొనుగోలు చేస్తోంది. పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు జరపాలని గిరిరాజ్ సింగ్‌ను కోరాం. హై డెన్సిటీ కాటన్ ప్లాంటేషన్ ద్వారా రైతుల ఆదాయం మూడింతలు అవుతోంది. తెలంగాణలో ఎందుకు ఆ విత్తనాలను వినియోగించట్లేదని గిరిరాజ్‌సింగ్ అడిగారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. 122 సెంటర్లలోని రైతు కమిటీల ప్రతినిధులు, అధికారులకు సమస్యలను చెబితే వారు వెంటనే పరిష్కరిస్తారు. తేమ శాతాన్ని కచ్చితత్వంతో కొలిచే ఆధునిక మెషీన్లను అందుబాటులోకి తెచ్చాం'అని తెలిపారు.

## మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రిని అవమానించారు

తీవ్రంగా స్పందించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్‌ను పొన్నం ప్రభాకర్ "దున్నపోతు" అని సంబోధించడం దారుణమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలను తోటి దళిత మంత్రి వివేక్ ఖండించకపోగా, సమర్థించినట్లు హావభావాలు ప్రదర్శించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అడ్లూరి లక్ష్మణ్ మీద పొన్నం చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దళితులు, బలహీనవర్గాల మధ్య వివాదం పెరగడం మంచిది కాదనే ఉద్దేశంతో తాను వెంటనే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫోన్ చేశానని తెలిపారు. ఈ సమస్య త్వరగా పరిష్కారం కావాలని చూస్తున్నామని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పే వరకు సమస్య పరిష్కారం కాదని ఆయన స్పష్టం చేశారు.అడ్లూరి లక్ష్మణ్ పరిధిలో ఉన్న మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి అరగంట ముందుగా వెళ్లి లక్ష్మణ్ రాలేదని మాట్లాడటం ఏమిటని నిలదీశారు.

## త్వరలోనే నీ లెక్కలు బయటపడతాయ్

చేస్తున్న నేపథ్యంలో ఆయనపై మరోసారి టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు.ఆయన తిరుమల లో మీడియాతో మాట్లాడుతూ.. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవంగా పూజలందుకుటున్న శ్రీ వేంకటేశ్వర స్వామిపై ఉద్దేశపూర్వకంగా తప్పులు చూపడం సరైంది కాదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఆలయ ప్రతిష్టను మంటగలిపేలా లెక్కలేనన్ని పనులు చేశారని ఆరోపించారు. గతంలో రంగనాయకుల మండపంలో జరగాల్సిన పరివట్టం వెంకయ్య చౌదరి ఇంటి వద్ద ఎందుకు నిర్వహించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీ హయాంలో స్వామి వారి శేష వస్త్రం ఎవరెవరికి చేరిందో.. ఎలా బయటకు వెళ్లిందో త్వరలోనే లెక్కలన్నీ బయటపడతాయని వార్నింగ్ భానుప్రకాశ్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

### మా దగ్గర డిజిటల్ బుక్ ఉంది.. జగన్ జోలికొస్తే సహించం

కానీ మా దగ్గర డిజిటల్ బుక్ ఉంది, గుర్తుపెట్టుకోండి" అంటూ ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాశ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జగన్ జోలికి వస్తే చిన్ని నీచమైన బతుకును బయటపెడతామని వ్యాఖ్యానించారు.ఎన్టీఆర్ జిల్లా వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో దేవినేని అవినాశ్ మాట్లాడుతూ, ఎంపీ అంటే 'మనీ ప్యాకింగ్ సర్వీస్'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. విజయవాడ ఉత్సవాల పేరుతో ఎంపీ పెద్దఎత్తున దోచుకున్నారని, హైదరాబాద్‌లో అనేక స్కామ్‌లకు పాల్పడ్డారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఆనందం కరవైందని, సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టేశారని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని, 2029లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు, ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జగన్ ఎంతో దూరదృష్టితో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే, ప్రస్తుత ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ఏదో సరదాగా అన్నంత మాత్రాన..'

కోర్టుల్లో కేసుల విచారణల సమయంలో న్యాయమూర్తులు సరదాగా చేసే వ్యాఖ్యలను కూడా సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో తనపై దాడి జరిగిన మరుసటిరోజే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో ప్రాధాన్యత సంతరించుకుంది సర్వీస్ కండిషన్స్, వేతనాలు, వృత్తిగతమైన పురోగతిపై ఆల్ ఇండియా జడ్జెస్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కలిసి జస్టిస్ గవాయ్ మంగళవారం విచారించారు. ఈ సందర్భంగా జస్టిస్ కే వినోద్‌తో తన గత అనుభవాన్ని జస్టిస్ గవాయ్ వివరించారు. 'ఇటీవల ధీరజ్ మోర్ కేసు విచారణ సందర్భంగా నా సహోదరుడు (జస్టిస్ కే వినోద్‌ని ఉద్దేశించి..) ఏదో వ్యాఖ్యానించబోయారు. ఆయనను నేను ఆపాను. లేదంటే తెల్లారి సోషల్ మీడియాలో ఏమేం ప్రచారం చేసేవారో తెలియదు. అందుకే ఆయనను నాకు మాత్రమే వినపడేలా చెప్పమన్నాను'అని జస్టిస్ గవాయ్ తెలిపారు. కాగా, ఈ కేసు విచారణను ధర్మాసనం ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. కొద్దిరోజుల క్రితం ఖజురహో ఆలయంలో ధ్వంసమైన విష్ణు విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటుచేసేలా ఆదేశాలివ్వాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ సరదాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే.

## తొలగించిన ఓటర్ల వివరాలివ్వండి

న్యూఢిల్లీ: బిహార్ తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 3.66 లక్షల మంది పూర్తి వివరాలను తమకు అందజేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) సుప్రీంకోర్టు ఆదేశించింది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్‌ఐఆర్)ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ నిర్వహించింది. ఎస్‌ఐఆర్ తర్వాత సెప్టెంబర్ 30న ప్రచురించిన తుది ఎలక్టోరల్ జాబితా నుంచి తొలగించిన వారి వివరాలు ఇవ్వాలని కోరింది.ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విచారణకు హాజరయ్యారు. తొలగించిన పేర్లలో చాలావరకు కొత్తగా ఓటు నమోదుచేసుకున్నవారేనని తెలిపారు. వారిలో ఎవరి నుంచీ ఫిర్యాదులు రాలేదని చెప్పారు. అయినప్పటికీ తొలగించినవారి పూర్తి వివరాలు తమకు అందజేయాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఎలక్టోరల్ ముసాయిదాతోపాటు తుదిజాబితాను లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

# అడ్లూరి నాకు అన్నలాంటోడు

కాంగ్రెస్ పార్టీలో తమకు గత 30 ఏళ్లుగా ఉన్న స్నేహ బంధం రాజకీయాలకు మించినదేనని తెలిపారు. మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే కొనసాగిందని..భవిష్యత్తులోనూ కొనసాగుతోందని అన్నారు. అడ్లూరిపై తాను ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదన్నారు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, తనకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం ఉండదన్నారు. అయితే, రాజకీయ దురుద్దేశంతో కొంతమంది తన వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేశారని ఆరోపించారు.దీంతో ఏర్పడిన అపార్థాల వల్ల అన్నలాంటివాడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకుందని తెలిసి తాను తీవ్రంగా విచారిస్తున్నానని అన్నారు. అందుకు తాను తీవ్రంగా చింతిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడం, రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో ప్రజల అభ్యున్నతికై తామిద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.తెలంగాణ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ల మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది. అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పి వివాదానికి ముగింపు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ నిర్వహించిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేయడం, దీనికి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియా వేదికగా వివరణ ఇవ్వడమూ విదితమే.ఈ వివాదం కాస్తా ముదురుతుండడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రులు ఇద్దరినీ తన నివాసానికి ఆహ్వానించి ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చారు. బుధవారం ఉదయం మహేశ్ గౌడ్ నివాసంలో భేటీ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "నేను ఆ వ్యాఖ్యలు చేయకపోయినా, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నాను. అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు" అని అన్నారు.తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జరుగుతున్న వివాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా స్పందించారు. తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఓ వీడియోను విడుదల చేస్తూ.. అడ్లూరి లక్ష్మణ్ తనకు సోదరుడిలాంటి వారని, తమ మధ్య రాజకీయాలకు మించిన అనుబంధం ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్లుగా కొనసాగుతున్నామని గుర్తుచేశారు.ఇద్దరమూ పరస్పర గౌరవించుకుంటామని, విడదీయరాని అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు. అడ్లూరిపై ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశంతో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో అపార్థాలు పొడసూపాయని, అన్నలాంటి అడ్లూరి బాధపడ్డారని తెలిసి విచారం కలిగిందని చెప్పారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నేపథ్యంలో అభ్యర్థి ఎంపికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఓ సమావేశం నిర్వహించింది. ఇందులో మంత్రులతో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలస్యంగా రావడంపై సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ అసహనం వ్యక్తం చేశారని, అడ్లూరిని ఉద్దేశించి మరో మంత్రి వద్ద అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేయడంతో వివాదం ముదిరింది. దీనిపై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేస్తూ వీడియో రిలీజ్ చేశారు.తెలంగాణలో ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ మధ్య మాటల వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్.. మంత్రి అడ్లూరికి వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్పారు. ఐక్యంగా పోరాటం చేస్తాం, కలిసి ముందుకు సాగుతామని తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో మంత్రులు మధ్య వివాదం ముగిసింది. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్.. మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు క్షమాపణ చెప్పారు. లక్ష్మణ్ బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్నా అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. హస్తం పార్టీలో పుట్టి పెరిగిన వ్యక్తిగా నేను.. మంత్రి అడ్లూరి, పార్టీ సంక్షేమం తప్ప ఎటువంటి దురుద్దేశం లేదు. నేను ఆ మాట అనకపోయినా పత్రికల్లో వచ్చిన దాని ప్రకారం ఆయన బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను. నాకు అలాంటి ఆలోచన లేదు.. నేను ఆ ఒరవడిలో పెరగలేదు. కాంగ్రెస్ పార్టీ నాకు ఆ సంస్కృతి నేర్పలేదు.సామాజిక న్యాయానికి పోరాడే సందర్భంలో వ్యక్తిగత అంశాలు పక్కన ఉంచి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో బలహీనవర్గాల బిడ్డగా ఈరోజు రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ గారి సూచన మేరకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాటం జరుగుతుంది. మేమంతా ఐక్యంగా భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పని చేస్తాం' అని తెలిపారు.

సమస్య ముగిసింది: అడ్లూరి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ..'అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది. జెండా మోసిన నాకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. పార్టీ లైన్ దాటే వ్యక్తిని నేను కాదు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ, పొన్నం వ్యాఖ్యల పట్ల నా మాదిగ జాతి బాధపడింది. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయింది అని చెప్పుకొచ్చారు. అనంతరం, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల లక్ష్మణ్ నొచ్చుకోవడం, యావత్ సమాజం కొంత బాధపడింది. మంత్రుల మధ్య జరిగిన ఘటన కుటుంబ సమస్య. జరిగిన ఘటన పట్ల చింతిస్తూ మంత్రి ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సహచర మంత్రి వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నా.. ఎక్కడ మాట్లాడిన బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ' అని తెలిపారు.

# ఫేక్ డ్రామా మరోసారి బెడిసికొట్టింది

నిప్పు పెట్టారని కుట్రపన్ని వైసీపీ అడ్డంగా దొరికిపోయిందని వ్యాఖ్యానించారు.దోషులెవరూ తప్పించుకోలేరని ప్రభుత్వాన్ని విమర్శించడమే జగన్ పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో జగన్ ఆటలు సాగవు అని మండిపడ్డారు.ఇదిలా ఉంటే చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని దేశంపేటలో మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారు. దీంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దళితసంఘాలు ఈ ఘటనను ఖండిస్తూ ఆందోళనకు దిగాయి. ఈ ఘటనకు టీడీపీ నేతలే కారణం అని వైసీపీ ఆరోపిస్తుంటే ఇది వైసీపీ నేతల కుట్రనే అని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే జగన్ చేసిన వ్యాఖ్యలకు లోకేష్ కౌంటర్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోందని, ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, ఆయన నాయకత్వంపై ఉన్న నమ్మకమే దీనికి కారణమని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్' నేపథ్యంలో, సోమవారం ముంబైలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన రోడ్ షోలో లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం అత్యంత సానుకూలంగా ఉందని, ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని అన్నారు. టెక్నాలజీ రంగంలో మరో పెద్ద ముందడుగు వేస్తూ, ఈ నెల 14న ఒక గిగావాట్ సామర్థ్యమున్న గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేకంగా డేటా సెంటర్ పాలసీలో మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, ఉక్కు రంగంలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఆర్సెలార్ మిట్టల్ తమ స్టీల్ ప్లాంట్ పనులను వచ్చే నెలలోనే ప్రారంభించనుందని వెల్లడించారు. కేవలం ఒక జూమ్ కాల్ సమావేశం ద్వారా ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు ఇచ్చామని, ఎలాంటి అధికారిక ఒప్పందం లేకుండానే 15 నెలల్లో ప్రాజెక్టును పట్టాలెక్కించగలిగామని, ఇదే తమ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనమని లోకేశ్ వివరించారు.

చంద్రబాబు ట్రాక్ రికార్డే మా బలం

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ట్రాక్ రికార్డే ప్రధాన కారణమని లోకేశ్ అన్నారు. "గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సైబరాబాద్‌ను నిర్మిస్తే, అది ఇప్పుడు తెలంగాణకు పవర్ హౌస్‌గా మారింది. అదేవిధంగా, విభజిత ఏపీలో వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా మోటార్స్ ఫ్యాక్టరీని తీసుకురావడంతో, ఆ జిల్లా తలసరి ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ నమ్మకంతోనే ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు కేవలం 99 పైసలకే ఎకరా చొప్పున భూములు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వ సమర్థ పాలన వల్ల గత 17 నెలల్లోనే విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు 13 పైసలు తగ్గించగలిగామని గుర్తుచేశారు.రాష్ట్రంలో కేవలం పెట్టుబడులు ఆకర్షించడమే కాకుండా, క్లస్టర్ల వారీగా అభివృద్ధిపై దృష్టి సారించామని లోకేశ్ తెలిపారు. ప్రధాన పరిశ్రమలకు అవసరమైన అనుబంధ యూనిట్లన్నీ 100 కిలోమీటర్ల పరిధిలోనే ఉండేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. కియా మోటార్స్‌కు ఇచ్చిన ప్రోత్సాహకాలను దాని అనుబంధ పరిశ్రమలకు కూడా అందించి ఆ ప్రాంతాన్ని ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దామని ఉదహరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 3,500 ఎకరాల్లో ఏరోస్పేస్ సిటీని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నగరం బెంగళూరు, గోవా నగరాల కలయికగా ఉంటుందని, అరకు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు, వ్యాపారానికి అనువైన వాతావరణం ఇక్కడ ఉందని చెప్పారు.

# జగన్‌ను కలిసేందుకు వచ్చేవారిని ఎవ్వరూ ఆపలేరు

జగన్ కు రోడ్డు పర్యటనకు అనుమతి నిరాకరిస్తూ పోలీసులు ప్రకటన విడుదల చేయగా..హెలికాప్టర్లోనే రావాలనడం వెనుక ఏదో కుట్ర ఉందని వైసీపీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నుంచి నర్సీపట్నం సమీపంలో ఉన్న మాకవరపాలెం మెడికల్ కాలేజీ ని సందర్శించేందుకు రోడ్డుమార్గంలో వెళ్లాలని ప్లాన్ చేయగా.. పోలీసులు ఆంక్షలు విధించడం వివాదానికి దారితీసింది.అక్టోబర్ 9న ఉదయం 10 గంటలకు జగన్ విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి మెడికల్ కాలేజీకి రోడ్డు మార్గంలో వెళ్లాలని షెడ్యూల్ చేసుకున్నారు. కానీ.. అదేరోజున విశాఖలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఉండటంతో పోలీసులంతా అక్కడ భద్రతలో ఉంటారని, ట్రాఫిక్ సమస్యలు కూడా వస్తాయని విశాఖ సీపీ బాగ్చీ తెలిపారు. పోలీసుల నిర్ణయంపై మాజీ మంత్రి, వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము జగన్ పర్యటనకు అనుమతి అడగలేదని, కేవలం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు మాత్రమే చేయాలని అడిగినట్లు చెప్పారు. గతంలో నెల్లూరు పర్యటనకు వెళ్లిన సమయంలో మూడుసార్లు హెలిప్యాడ్ అనుమతులు నిరాకరించిన విషయాన్ని ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు, బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు తమ సమస్యల్ని జగన్ కు చెప్పుకునేందుకు వస్తారనే ప్రభుత్వం ఈ ఆంక్షల డ్రామాకు తెరలేపిందని ఆరోపించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా జగన్ ను కలిసేందుకు వచ్చేవారిని ఆపలేరన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ చేపట్టనున్న నర్సీపట్నం పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేశారు. అయితే, వైసీపీ ప్రతిపాదించిన పర్యటన మార్గాన్ని తిరస్కరించి, 18 నిబంధనలతో ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల సూచనలకు వైసీపీ నాయకత్వం అంగీకరించడంతో, కొత్త రూట్‌లోనే పర్యటన జరగనుంది.ఈ వ్యవహారంపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే జగన్ పర్యటనకు ఆటంకాలు కల్పిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్ కలవకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే పోలీసులు రూటు మార్చారని ఆయన విమర్శించారు. పర్యటన ఏర్పాట్లు, భద్రతకు సంబంధించి తాము పలుమార్లు పోలీసులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, వారు తమ ప్రతిపాదనను కాదని వేరే మార్గంలో అనుమతి ఇచ్చారని తెలిపారు.పోలీసులు జారీ చేసిన తాజా రూట్ మ్యాప్ ప్రకారమే జగన్ పర్యటన కొనసాగుతుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. మార్గమధ్యంలో స్టీల్ ప్లాంట్ కార్మికులు, నిర్వాసితులు జగన్‌ను కలుసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా రాష్ట్రానికి సంబంధించిన అన్ని కీలక సమస్యలపై తమ పార్టీ వైఖరి ఎప్పుడూ స్పష్టంగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. అలాగే ఇలా రాసుకొచ్చారు.. " అద్భుతమైన సామర్థ్యం, క్రమశిక్షణ, ధైర్యం ప్రతి ఏడాదీ వైమానిక దళ దినోత్సవం సందర్భంగా గుర్తించబడుతుంది. ఆకాశంలో ప్రతి సెకను వారి అపార బాధ్యతలు, అత్యాధునిక విమానాలను సమర్థవంతంగా నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయకార చర్యలలో పాల్గొనడం - ఇవన్నీ వారి ప్రతీక్షణం శిక్షణ ఫలితాలు.

# పార్లమెంటరీ 68వ సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

బార్బడోస్లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సిపిసి) లో పాల్గొంటారు.మంగళవారం నుండి ఈ నెల 10వ తేదీ వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆయన మంగళవారం లండన్ నుండి బార్బడోస్లోని బ్రిడ్జిటౌన్కు బయలుదేరి వెళ్లారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున ఆయన ప్రతినిధిగా హాజరవుతున్నారు. స్పీకర్ తో పాటు శాసనసభాసెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు. కామన్వెల్త్ దేశాలలోని శాసనసభల సభాధ్యక్షులు తమ అనుభవాలను పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు ఆధునిక శాసనసభలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను చర్చించడానికి ఈ సదస్సు ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది.68వ సిపిసి సదస్సుకు బార్బడోస్ పార్లమెంట్ మరియు సిపిఏ బార్బడోస్ శాఖ ఆతిథ్యం ఇస్తున్నాయి. కామన్వెల్త్ పార్లమెంటేరియన్ల అతిపెద్ద సమావేశంగా సిపిసికి పేరుంది. ఈ సదస్సుకు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సభ్య దేశాల నుండి స్పీకర్లు, సభాధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు మరియు పార్లమెంటరీ సిబ్బంది హాజరవుతారు. జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయ మరియు ప్రాదేశిక శాసనసభలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఏకైక పార్లమెంటరీ సంఘం సిపిఏ. సిపిఏ సభ్యత్వంలో దాదాపు 180 పార్లమెంట్లు మరియు శాసనసభలు ఉన్నాయి. భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటన సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 'ఆంధ్రప్రదేశ్ శాసనసభ తరపున 685 కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు, సిపిఏ జనరల్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించడం మాకు సంతోషంగా ఉంది. సిపిఏ వార్షిక సదస్సు కామన్వెల్త్ పార్లమెంట్లలోని సహచరులతో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి సభ్యులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది. ఈ అనుభవం ఆంధ్రప్రదేశ్ శాసనసభ పనితీరును మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను,' అని అన్నారు.ది కామన్వెల్త్ గ్లోబల్ పార్టనర్ అనే ప్రధాన ఇతివృత్తంతో 68వ సిపిసి సదస్సు జరగనుంది. ప్రజాస్వామ్యానికి మద్దతుగా పార్లమెంట్లను బలోపేతం చేయడం, పార్లమెంట్లను మార్చేందుకు సాంకేతికత మరియు కృత్రిమ మేధ (ఏఐ) ను ఉపయోగించడం, ప్రపంచ ఆరోగ్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని పరిశీలించడం, శాసనసభలపై విశ్వాసం పెంచడంఖి వంటి అనేక అంశాల పై ఈ సదస్సులో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రతినిధిగా అయ్యన్నపాత్రుడు ప్రజాస్వామ్యానికి మద్దతుగా మన సంస్థలను బలోపేతం చేయడం. ప్రజాస్వామ్యంలో విశ్వాసం మరియు పారదర్శకతను పెంచడం: పార్లమెంట్లు, ఎన్నికలలో ఆర్థిక పారదర్శకత., జాతీయ పార్లమెంట్లు వర్సెస్ ప్రాంతీయ, ప్రాదేశిక బదిలీ చేయబడిన శాసనసభలు: అధికారాల విభజనను రక్షించడం మరియు పరిరక్షించడంఖి అనే అంశాలపై జరిగే వర్క్షాపుల్లో పాల్గొంటారు. ఇక రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ లండన్లో అయ్యన్నపాత్రుడు భేటీ అయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు బార్బడోస్లోని బ్రిడ్జాను వెళ్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం యూకేలోని భారత హైకమిషనర్ లండన్లోని ఇండియా హౌస్లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పాల్గొన్నారు.కామన్వెల్త్ పార్లమెంటరీ 68వ సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరపున ఎవరు పాల్గొంటున్నారు.

## బాధితులను కలుస్తా, నాకు అనుమతి ఇవ్వండి

తొక్కిసలాట బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాగా ఇప్పుడు ఆ కుటుంబాలను కలుసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.డీజీపీకి పంపిన మెయిల్‌లో విజయ్ తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలను కలుసుకోవాలని, వారికి స్వయంగా సంతాపం తెలపాలని అనుకుంటున్నట్టు విజయ్ పేర్కొన్నారు.దీంతో పోలీసులు ఆయనకు పర్మిషన్ ఇస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఘటనకు విజయ్ ఆలస్యంగా రావడమే కారణం అని ఇప్పటికే పోలీసులు ఆరోపించారు. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో పర్మిషన్ ఇవ్వకపోవచ్చు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే విజయ్ నిర్వహించిన కరూర్ సభలో 41 మంది మరణించగా, 61 మంది గాయపడ్డారు. ఘటనకు ప్రభుత్వమే కారణం అని విజయ్ ఆరోపిస్తుండగా, విజయ్ ఆలస్యంగా రావడమే కారణం అని స్టాలిన్ ప్రభుత్వం మండిపడుతోంది.తమిళనాడులో కరూర్ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన నుంచి బాధితులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. మరవైపు.. టీవీకే అధినేత విజయ్. పలువురు బాధితులను పరామర్శించినట్టు సమాచారం. వీడియోలో వారిని పలకరించినట్టు తెలుస్తోంది. కాగా, బాధితులను కలిసేందుకు విజయ్ రెడీ అవుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీని అనుమతి కోరినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.వివరాల ప్రకారం.. కరూర్ బాధితులల్లోని పలువురికి టీవీకే నేత విజయ్ వీడియో కాల్ ద్వారా పరామర్శించినట్టు తెలిసింది. త్వరలో నేరుగా వచ్చి కలుస్తానని వారికి ఆయన భరోసా ఇచ్చినట్టు టీవీకే వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీకి సంబంధిత స్థానిక నేతల ద్వారా సేకరించిన నెంబర్ల ఆధారంగా బాధితులకు విజయ్ వీడియో కాల్ చేసి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కరూర్ బాధితులను కలిసేందుకు విజయ్.. రాష్ట్ర డీజీపీ కోరినట్టు సమాచారం. ఈ మేరకు తమిళనాడు డీజీపీకి విజయ్ ఈమెయిల్ పంపినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, విజయ్ మెయిల్‌కు డీజీపీ ఎలాంటి సమాచారం ఇచ్చారు అనే విషయం తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. గత నెల 27వ తేదీన కరూర్‌లో టీవీకే విజయ్ ప్రచార సమయంలో చోటు చేసుకున్న పెనువిషాద ఘటనలో 41 మంది మరణించారు. వీరికి విజయ్ పార్టీ తరపున తలా 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. స్థానికంగా ఉన్న కొందరు నాయకులు బాధితులను కలుస్తూ తమ సానుభూతి తెలియజేసే పనిలో పడ్డారు. ముఖ్య నేతలందరూ కేసులకు భయపడి అజ్ఞాతంలో ఉన్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో విజయ్ కరూర్ నుంచి చెన్నైకు వచ్చేయడం చర్చకు దారి తీసింది. ఇందుకు ఆయన వీడియో రూపంలో వివరణ కూడా ఇచ్చారు.

# పొన్నం వెంటనే క్షమాపణ చెప్పాలి

పొన్నం మౌనం వహిస్తే అనగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది....

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి అమానుషం....

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ డిమాండ్....



**హైదరాబాద్ అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్డలూరు లక్ష్మణ్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మన్న ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి, మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఇలాంటి అహం కోరిక వ్యాఖ్యల వల్ల దళితులు, బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని చెప్పారు. ఈ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు చేసుకుని, తన తప్పును సరిదిద్దుకొని, మంత్రి లక్ష్మణ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. మహేష్ కుమార్ తప్పు జరిగింది వాస్తవమేనని అంగీకరించి, పొన్నం చేత క్షమాపణ చెప్పించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మాకు ఆత్మగౌరవమే ముఖ్యమని అన్నారు. ఆత్మగౌరవ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆ కార్యక్రమం మైనార్టీ వర్గాలకు చెందినది అయినప్పటికీ శాఖ మంత్రిగా అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఉండగా వాటి మీద పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎందుకు జోక్యం చేసుకున్నారో ముఖ్యమంత్రి పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ శాఖలో ఇతర మంత్రులు జోక్యం చేసుకుంటే పొన్నం ప్రభాకర్ సహించగలడా అని ప్రశ్నించారు. కార్మిక శాఖలో ఇతర మంత్రులు జోక్యం చేసుకుంటే వివేక్ వెంకటస్వామి సహనం వహిస్తారా అని నిలదీశారు. లక్ష్మణ్ కుమార్ దూషిస్తున్న సమయంలో పక్కనే ఉన్న వివేక్ మౌనంగా ఉండడం అత్యంత దుర్మార్గమైన మనస్తత్వానికి అర్థం పడుతుందని అన్నారు. నిజంగా వివేక్ కు దళిత సామాజిక స్పృహ ఉంటే సాటి దళిత మంత్రిని అనకూడదని అడ్డుకొని, పండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వివేక్ లో నా స్పృహ లేదని అర్థమైందని అన్నారు. వివేక్ వెంకటస్వామి మాదిగలను పోల్చుకోలేకపోతున్నారని ఆరోపించారు. వివేక్ పితృమూర్తి జయంతి వేడుకలలో అన్ని వర్గాలను ఆహ్వానించిన వివేక్ వెంకటస్వామి ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అయిన లక్ష్మన్ను ఎందుకు ఆహ్వానించలేదని నిలదీశారు. వివేక్ లో దళిత సోదర భావం కనుమరుగైందని అన్నారు. ఉమ్మడిగా దళితులకు రావాల్సిన హక్కులను సాధించుకోవడం కోసం అందర్నీ కలుపుకోవాల్సిన బాధ్యతను వివేక్ వెంకటస్వామి విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీసీలకు శాతం రిజర్వేషన్లను మాదిగజాతి సంపూర్ణంగా స్వాగతిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి బీసీలకు 50 శాతం వాటా రావాలని కోరుకుంటున్నాదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల ఐక్యతను ఎమ్మార్పీఎస్ కోరుకుంటుందని అన్నారు. అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతించినట్లే పీసులకు ఇస్తున్న 42% రిజర్వేషన్లను సమాజంలోని అన్ని వర్గాలు స్వాగతించాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఆయన తప్పు పట్టారు. గవాయ్ దళితుడు కావడం వల్లనే కొన్ని ఆదిపత్య శక్తులు జీవించి కాల్వకు పోతున్నాయని ఆరోపించారు. ఆ కోణంలోనే ఆయనపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనే చెప్పులతో దాడికి తెగబడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన స్థానంలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు ఉంటే దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఎడవెల్లి అజయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ, మంద అనిల్ మాదిగ, మహేంద్ర మాదిగ, మామిడి ప్రశాంత్ మాదిగ, రవి కుమార్ మాదిగ, అజయ్ కుమార్ మాదిగ, కొమ్ము తిరుపతి మాదిగ, గణేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## విలేకరి అడపా వెంకట్రావును పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఆంధ్రప్రభ రిపోర్టర్ అడపా వెంకటరావును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. గత రెండున్నర నెలలుగా వెంకట్రావు కాలికి ఇన్ఫెక్షన్ వచ్చి గాయం కావడంతో నడవలేని పరిస్థితి నెలకొంది . గండేపల్లి మండలం వాసుదేవ నగర్ లో ఉంటున్న వెంకట్రావును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, సీనియర్ నాయకులు భూపాలపట్నం ప్రసాద్, వెంకట్రావు ఆరోగ్య పరిస్థితి పై జరుగుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మెరుగైన వైద్యం అవసరమని సూచించారు. కాకినాడకు సంబంధించిన వైద్యులతో ఫోన్ ద్వారా సంప్రదించారు.హుట హుటీన కాకినాడ హాస్పిటల్ కు వెళ్ళవలసిందిగా తెలిపారు. సంబంధిత డాక్టర్లను ప్రత్యేక శ్రద్ధతో వైద్యం చేయాలని తెలిపారు. ఇకపై వైద్యం జరుగుతున్న తీరు ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో వెంకట్రావును పరామర్శించడానికి కేబుల్ ఆపరేటర్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండారు కృష్ణమూర్తి, సామర్లకోట ఫైబర్ నెట్ ఎండి శ్రీనివాస్ సైతం వెంకట్రావును పరామర్శించారు. కాకినాడలో ఆసుపత్రికి వెళ్లినప్పుడు తాము కూడా కలుస్తామన్నారు. వెంకట్రావు మంచి వైద్యంతో త్వరలో కోలుకొని మంచి ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పూర్వ కోశాధికారి వెలిధి వెంకటరత్నం, సీనియర్ జర్నలిస్టు వట్టూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోలవరం ఈఈ శ్రీనివాసులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. బుధవారం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పోలవరం ఈ ఈ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పోలవరం డి ఈ ప్రసాదరావు, పోలవరం ఏఈ సంతోష్, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, వేగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 71వ వన్యప్రాణి వారోత్సవ వేడుకలలో బహుమతులు అందుకుంటున్న నలంద విద్యార్థులు




**యర్రగొండపాలెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-అటవీ శాఖ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణం నందు ఈరోజు నిర్వహించిన 71వ వన్యప్రాణి వారోత్సవ వేడుకలలో వ్యాసరచన పోటీల నందు ప్రథమ ,ద్వితీయ,తృతీయ స్థానాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలంద హైస్కూల్ విద్యార్థులు ఎన్. లీలా అస్మితరెడ్డి, ఆర్. నిత్యశ్రీ, ఎస్. జాయ్ షారున్ లకు మార్కాపురం డీపీటీ అబ్దుల్ రౌఫ్ , డీఎస్పీ నాగరాజు ఎఫ్ ఆర్ వో ఏ. ప్రసన్న జ్యోతి , డి ఆర్ ఓ శివకుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరెస్పాండంట్ పద్మజ ఓబులరెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్ర హాస రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియచేయటం జరిగింది.

## చదువుకున్న పిల్లలకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేసిన

నాతవరం ఎస్సై వై తార్కేశ్వరరావు






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం మాధవ నగరం గ్రామంలో మంగళవారం నాడు జరిగిన శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి పండగ సందర్భంగా నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తార్కేశ్వరరావు సూచనలు మరియు మార్గదర్శకాలుతో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ప్రోత్సాహంతో ఈ సంవత్సరం గ్రామ ఉత్సవ కమిటీ అనేక సానుకూల చర్యలు చేపట్టడం జరిగింది గ్రామ ఉత్సవ సమయంలో కోడిపందాలు మరియు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నివారించారు అలాగే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమానికి కేటాయించిన నిధుల్లో కొంత మొత్తాన్ని గ్రామ అభివృద్ధి కోసం వినియోగించి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న 17 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆరు సబ్జెక్టులు కి గల గైడుల తో కూడిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ డిక్షనరీ మరియు పాలిటెక్నిక్ ప్రవేశ పాఠ్యపుస్తకాలు అందజేశారు విశాఖపట్నంలో ఉన్నటువంటి సీతామహాలక్ష్మి లైన్స్ క్లబ్ తరఫునుండి సెంట్రల్ గవర్నమెంట్ టీచర్ జాబ్స్ మరియు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీకి ఉపయోగపడే కొన్ని పుస్తకాలను మొబైల్ లైబ్రరీకి ఇవ్వడం జరిగింది వీటిని సద్వినియోగపరుచుకోవాలని నాతవరం మండలంలో గల యూత్ కు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు అనంతరం కమిటీ పెద్దలకు సన్మానం చేసి సత్కరించారు

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వలసంపేట జంక్షన్ నుండి ఊట మళ్ల గ్రామం వరకు గత ఐదేళ్లలో రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నందున కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనివెంటనే ఆ రోడ్డుకి ఒక కోటి 35 లక్షలు నాబార్డ్ నిధులు మంజూరు అయినందున బుధవారం తాండవ ప్రాజెక్టు చైర్మన్ అరక సత్యనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ మిడతన ప్రసాద్ శెట్టి లావ ఇట్టం శెట్టి సీతారాం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## డీజే సౌండ్ బాక్సులు వాడరాదు ఎస్సై, పీ. చౌడయ్య







**యర్రగొండపాలెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణ, మరియు మండలాల పరిధిలో ఫంక్షన్లకు తిరునాళ్లకు ఏదైనా ఇతర కార్యక్రమాలకు ఎవరైనా మైకు సిస్టం వాడే సమయంలో డీజే లకు అనుమతి లేదని పి. చౌడయ్య తెలియజేశారు.డీజే లను అధిక సంఖ్యలో వాడటం వల్ల ఆ శబ్దాలకు ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు సమస్యలు ఉన్నవారికి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.. కావున ఎవరైనా ఎలాంటి ఫంక్షన్లు, ఉత్సవాలు తిరునాళ్లు అలాగే మీటింగులు జరుపుకోవాలని ఉంటారో వారు ఖచ్చితంగా స్థానిక ఎస్సై ద్వారా సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి పర్మిషన్ అప్లై చేసుకోవాలన్నారు. పర్మిషన్ పొందిన వారు మైకు లేదా ఏదైనా సౌండ్ బాక్స్ లు పరిమిత సంఖ్యలో మాత్రమే వాడుతూ, సౌండ్ మించకుండా ఉండేలి అన్నారు. అలాకాకుండా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన ట్లయితే అటువంటి వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై. పీ. చౌడయ్య హెచ్చరించారు..

# ఏరియా వైద్యశాలకు స్వచ్ఛాంధ్ర అవార్డులు



**యర్రగొండపాలెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అందించిన సేవలకు పురస్కారం లభించిందని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా తెలిపారు. ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన జిల్లా స్థాయిలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర 2025 అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా పురస్కారాలు ప్రదానోత్సవంలో యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పురస్కారం దక్కింది. ఈ మేరకు కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉడా చైర్మన్ రియాజ్, డిసిహెచ్ శ్రీనివాస్ నాయక్లల చేతుల మీదుగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యాకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా వైద్యశాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల పారిశుధ్య కార్మికుల కృషి, వైద్యులు అందించిన సేవలు, ప్రజల సహకారం, స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహం, ప్రజాప్రతినిధులు పరిశుభ్రతపై నిర్వహించిన కార్యక్రమాల వల్ల అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరిస్తూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వైద్యశాలను రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. త్వరలో జిల్లా కలెక్టర్ రాజాబాబు వైద్యశాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చలపతినాయక్, షేక్ ముబీన, పద్మావతి, విజయకుమారి, మనోజ్ ఖన్నా, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాటి వారి వివాహ నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి సత్యనారాయణ గారి చిన్న కుమార్తె శారదా దేవికి, గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామానికి చెందిన అక్కిన ధర్మరాజు గారి కుమారుడు సూర్య పవన్ కి గండేపల్లి లో వివాహ నిశ్చితార్థ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కాబోయే దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పల్లె జ్యోతి పేపర్ సీఈవో, గీతం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వీఎస్పీ చౌదరి, వెంపాటి రాజు, యిప్పర్ల సురేష్, రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మహా నాగ చిత్ర ప్రారంభోత్సవం










**తాడేపల్లిగూడెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెం మండలంలోని రాచర్ల గ్రామంలో శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 9.45ని?లకు మహా నాగ చిత్ర ప్రారంభోత్సవం అట్టహాసంగా నిర్వహించారు డైరెక్టర్ ఉదయ భాస్కర వాగ్దేవి నిర్మాతజి తుమ్మలపల్లి రామ సత్యనారాయణ హీరో రమాకాంత్ హీరోయిన్ శ్రావణిలపై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు ముఖ్య అతిథులుగా అంబికా కృష్ణ నిర్మాత ఉప సభాపతి శ్రీ రఘు రామ కృష్ణంరాజు శుభాశీస్సులతోజిముఖ్య అతిథులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యే జనసేన శ్రీ ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) బీజేపీ శ్రీ వల వల బాజ్జీ టీడీపీ భీమవరం టాకీస్ బీజేపీ నరిసే సోమేశ్వరరావు నరసాపురం కన్వీనర్ సంగీతం ఏజేఎస్ వర్షిణి ప్రదీప్ డిపిఓ: ఆర్. భాస్కర్ రచన, దర్శకత్వం: ఉదయ భాస్కర వాగ్దేవి రచన, సహకారం: జేకె.భారవి నటీనటులు: సుమన్ రమాకాంత్ శ్రావణి శ్రీ కావ్య బస్టాప్ కోటేశ్వరరావు జబర్దస్త్ అప్పారావు తదితరులు.

## కోనేటి వద్ద పార్క్ పనులు పరిశీలించిన జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డు శివారు కోనేటి వద్ద గల చెరువును పార్కు, వాకింగ్ ట్రాక్, బోట్ షికారు పనులు శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట పురప్రజల సౌకర్యార్థం ఇక్కడ పార్కు వాకింగ్ ట్రాక్ బోట్ షికారు చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, రాయి సాయి, నలమాటి ఆనంద్, హరి గోపాల్, తోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల సహాయకులకు భోజనం అందించేందుకు భవన నిర్మాణ పనులను పరిశీలించిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జెడ్ రాగంపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్) కు రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఉచిత భోజనం అందించే కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. అందులో భాగంగా భవనం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొందరలోనే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రికి రోగులతోపాటు వచ్చే సహాయకులకు ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా భోజనశాల భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని తొందర్లో భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లోఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, ఆసుపత్రి సూపర్డెంట్ ప్రణీత్, రాయి సాయి, నలమాటి ఆనంద్, కారుకొండ శ్రీను, హరి గోపాల్, తోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో అధిక వర్షాల సంభవించిన నష్టాన్ని పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో సంభవించిన అధిక వర్షాల వలన జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర అధికారుల బృందం సభ్యులు పీకే రాయ్ జాయింట్ సెక్రెటరీ హోమ్ అఫైర్స్ నేతృత్వంలో మహేష్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్స్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, శ్రీనివాసు బైరి మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి ,శశి వర్ధన్ రెడ్డి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ సి ఎస్) ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ హైదరాబాద్ లు బుధవారం బిక్నూర్ మండల కేంద్రానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కేంద్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా బిక్నూర్ మండల కేంద్రంలోని దెబ్బతిన్న దాస్నమ్మకుంటను పరిశీలించి బిక్నూర్ టు అంతంపల్లి రోడ్డులో దెబ్బతిన్న పంచాయతీ రోడ్డు, అంతంపల్లి గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం దెబ్బతిన్న బిబిపేట్ ఆర్ అండ్ బి బ్రిడ్జి పరిశీలించారు. బిబిపేట్ నుండి బయలుదేరి కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకొని జిఆర్ కాలనీ వద్ద దెబ్బతిన్న బ్రిడ్జిని, అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ క్యాజ్ వే రోడ్డు ను పరిశీలించారు. తర్వాత వరద నష్టం పై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో భారీ స్థాయిలో ఆగస్టు 26, 27, 28 తేదీలలో 3 రోజులలోనే సంవత్సరంలో కురిసే సగటు వర్షపాతం 983.4 ఎం ఎం లో 40 శాతంతో 339.8 ఎం ఎం వర్షపాతం జిల్లా వ్యాప్తంగా కురవడం మూలంగా రహదారులు, వంతెనలు, పంటలు , ఇరిగేషన్ ట్యాంకులు, విద్యుత్ లైన్ లు, స్తంభాలు, ఇండ్లు దెబ్బతిన్నాయని వాటిని తాత్కాలిక అత్యవసరంగా పునరుద్ధరణ చేపట్టామని కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం అధిక వరదలతో కొట్టుకుపోయిన లింగంపేట్ మండలం లింగంపల్లి కుర్దు బ్రిడ్జిని, అధిక వర్షాలతో దెబ్బతిన్న ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల ఆర్ అండ్ బి బిడ్జినీ. అధిక వర్షాలతో దెబ్బతిన్న ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న నాగిరెడ్డిపేట మండలం చినూర్వాడి గ్రామం వద్ద నేషనల్ హైవే 765 డి పక్కన వరి పంటను పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటనలో చివరిగా అధిక వర్షాలతో దెబ్బతి నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం డ్యామ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్డబ్ల్యుఎస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్లను గెలిపించండి !!

పల్లె ప్రజల ఆశీర్వాదమే కాంగ్రెస్ పార్టీకి బలం

ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఐక్యతే స్థానిక విజయానికి బలం

ప్రజా ఆశీర్వాదంతో తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుంది

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొరిమి ఓంకారం.



**మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్ చండూర్ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాలని చండూరు మండలం,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఒక పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని పెంపొందించారని, ఆ విశ్వాసమే రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయానికి మార్గం సుగమనం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన అందిస్తుందని,ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారి సమస్యలను ప్రభుత్వపరంగా పరిష్కరిస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం శ్రమించేదే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు ప్రజా సంక్షేమానికి, ప్రజాభివృద్ధికి పడాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళారీ వ్యవస్థ లేకుండా నిజంగా ప్రతి ఇంటికి చేరుతున్నాయని, మహిళల ఆర్థిక స్వాలంబన కోసం చేయి చేయి కలుపుదాం అని, రైతుల అభివృద్ధికి రైతు రుణమాఫీ, గిరిజనుల అభ్యున్నతికి భూహక్కుల పథకం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, వృద్ధులకు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, ఇవన్నీ ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయంగా కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శక్తివంతంగా నిలబడేలా మహిళా నాయకత్వం కూడా కృషి చేయాలని, ప్రతి ఓటర్ తో నేరుగా కలుసుకొని ప్రభుత్వ పథకాలు ఎలా ప్రజలకు ఉపయోగపడుతున్నాయో వివరించాలని సూచించారు. ప్రజలకు అభివృద్ధి, సమానత్వం, గౌరవం కల్పించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ప్రతి ఓటర్ కు తెలియజేస్తారని అన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని, పేదలకు సాయం, రైతులకు మద్దతు ధర, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు భద్రత, ఇవన్నీ ఒకే సమయంలో అమలు అవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజాపాలన అందిస్తుందని తెలిపారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిటిసిలను, జెడ్పిటిసిలను, సర్పంచులను అఖండ మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనకు బలమైన పునాది వేయాలని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రజల మనస్సును గెలిచే విధంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన గురించి వివరించాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి




సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి పిలుపు...

**మోటకొండూరు అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రజల వెన్నంటి ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకుని, గ్రామాల మౌలిక అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కొల్లూరు సుధాకర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతున్న ప్రజా ప్రతినిధులుగా భారీ మెజార్టీతో ఉంచాలని కోరారు. మోటకొండూర్ మండల వ్యవస్థ ఏర్పడిన అనంతరం ప్రజా, రైతు, మహిళ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అనేక కార్యక్రమాలు నిర్వహించి, ముందుండి పోరాటం చేసిందని గుర్తు చేశారు. మండల కేంద్రంగా ఏర్పడి 9సంవత్సరాలు గడుస్తున్న పాలకుల నిర్లక్ష్యంతో మండలం అన్ని రంగాలలో వెనుకబడిందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మండలం సమగ్రహాలు అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. మండలంలోని అన్ని గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటుచేసి, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించి, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, మండలంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, నిరంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేపట్టామని గుర్తు చేశారు. మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో సంచార జాతులుగా ఉన్న వారికి (నక్కల కులం) ప్రభుత్వపరంగా గుర్తింపు ఇప్పించడంలో సిపిఎం పార్టీ కీలక పాత్ర పోషించింది అని గుర్తు చేశారు. మాటూరు గ్రామంలో రైతులకు భూమి పట్టాలు ఇప్పించడంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి, నాటి ప్రభుత్వ మెడలు వంచి, పట్టాలు పంపిణీ చేయించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదని అన్నారు. ఆరెగూడెం గ్రామంలో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అనేక పోరాటాలు చేసి, రేషన్ షాప్ ఏర్పాటు చేయడంలో సిపిఎం పార్టీ చేపట్టిన కృషిని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలు అనేకం ఉన్నాయని, ఎన్నికల అనంతరం గ్రామాలలో సర్వే కార్యక్రమాలు నిర్వహించి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, సంక్షేమ, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బోలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల నాయకులు వడ్డేబోయిన మహేందర్, చిన్నబత్తిని రోమన్, చెరుకు అనిల్, కొల్లూరి నాగరాజు, వంగపల్లి సాయిలు, కంబోజు యాదయ్య, బందేల పోచయ్య, మొగిలిపాక నరసింహ, మామిడాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.....

# అరిషడ్వర్గాలు అంటే ఏమిటి..?




లెక్చరర్ శేషారావు వైద్య ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అరిషడ్వర్గాలు అంటే 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు' అనే ఆరింటిని కలిపి అరిషడ్వర్గాలు అని అంటారు. ఈ అరిషడ్వర్గాలు అనేవి మనిషిని ఎంతటి క్రింది స్థాయికైన దిగాజారుస్తాయి. మనిషి పతనానికి మరియు ప్రకృతి వినాశనానికి కూడా ముఖ్య కారణం ఈ అరిషడ్వర్గాలే. ఈ అరిషడ్వర్గాలు ఎవరైతే కలిగి ఉంటారో వారి మనసు ఎప్పుడు స్వార్థం మరియు సంకుచిత భావాలే ఎక్కువగా కలిగి ఉంటాయి. దుఃఖానికి ఇవి మొదటి హేతువులు. ఈ అరిషడ్వర్గాల గురించి వివరంగా తెలుసుకుందాం.

**1. కామము:** కామము అంటే కోరిక. ఇది కావాలి. అది కావాలి అని తాపత్రయ పడటం, అవసరాలకు మించిన కోరికలు కలిగి యుండడము.

**2. క్రోధము:** క్రోధము అంటే కోపము. ఇది కోరిన కోరికలు నెరవేరనందుకు చింతించుతూ, తన కోరికలు నెరవేరనందుకు ఇతరులే కారకులని వారిపై ప్రతీకారము తీర్చుకోవాలని ఉద్రేకముతో నిర్ణయాలు తీసుకోవడము.

**3. లోభము:** లోభము అంటే కోరికతో తాను సంపాదించుకున్నది, పొందినది తనకే కావాలని పూచిక పుల్ల కూడా అందులోనుండి ఇతరులకు చెందగూడదని దానములు, ధర్మకార్యములు చేయకపోవడము.

**4. మోహము :-** తాను కోరినది కచ్చితముగా తనకే కావాలని, ఇతరులు పొందకూడదని అతి వ్యామోహము కలిగి యుండడము, తాను కోరినది ఇతరులు పొందితే భరించ లేకపోవడము.




**5. మదము:** మదము అంటే అహంకారం. ఇది తాను కోరిన కోరికలన్ని తీరుట వల్ల తన గొప్పతనమేనని గర్వించుతూ మరియెవ్వరికి ఈ బలము లేదని ఇతరులను లెక్కచేయక పోవడము.

**6. మాత్సర్యము:** తాను గలిగియున్న సంపదలు ఇతరులకు ఉండగూడదని తనకు దక్కనిది ఇతరులకు దక్కకూడదని, ఒకవేళ తను పొందలేని పరిస్థితిలో ఆ వస్తువు ఇతరులకు కూడా దక్కకూడదనే ఈర్ష్య కలిగి యుండడము. అరిషడ్వర్గాలు అంటే ఏమిటో తెలుసుకున్నాము. వీటిని మనం అదుపులో ఉంచితేనే మనం అనుకున్న స్థాయికి చేరుతాము లేకపోతే వీటి బారిన పడి మనం పతనం అవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. వీటిని జయించాలి (లేక అదుపులో ఉంచడం) అంటే ముఖ్యమైన ఆయుధం భగవంతుని సత్యమైన దివ్యమైన జ్ఞానం మాత్రమే. ఆ దేవదేవుని జ్ఞానం ఎపుడు పొందుతామో (తెలుసుకుంటామో), అప్పుడు అరిషడ్వర్గాలు అన్నియు సమస్తము మన మనసు నుండి సర్వం నశించిపోతాయి.




# "స్వాతంత్ర్య సమరయోధులకే గౌరవం ఐటీడీఏ, పీఎంఆర్సీ ప్రాంగణాల్లో ఇతరుల విగ్రహాలు వద్దన్న ఆదివాసీ జెఏసీ"



**రంపచోడవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రాష్ట్రంలోని ఆదివాసీ సమాజ హక్కులు, చరిత్రాత్మక గౌరవం కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసీ తీవ్రంగా డిమాండ్ చేసింది. పాడేరు ఐటీడీఏ మరియు పీఎంఆర్సీ ప్రాంగణాల్లో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠించాలని, ఇతరుల విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేసింది.

**జెఏసీ నాయకులు మాట్లాడుతూ**

"ఇప్పటికే పలుమార్లు కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులను కోరినా ఇప్పటివరకు స్పందన లేకపోవడం విచారకరం. ఐటీడీఏ ప్రాంగణం ప్రభుత్వ సంస్థ కావడంతో, అక్కడ ఎవరైనా వ్యక్తిగత విగ్రహాలు ప్రతిష్ఠించడం నిబంధనలకు విరుద్ధం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం పాడేరు పీఎంఆర్సీ ప్రాంగణంలో చెండా ఎలీయా విగ్రహం ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది చట్టపరంగా మరియు నైతికంగా సరైంది కాదని జెఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. "చెండా ఎలీయాతో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్న అడపా మాలం నాయుడు, వెచ్చంగి విజయ్‌కుమార్, అండెంగుల కొండన్న వంటి సమకాలీకుల కృషిని విస్మరించడం సరైంది కాదు. వారిలో చాలామంది ఇప్పటికీ జీవించి ఉన్నారు" అని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు సమాజంలో కొత్త వివాదాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాల్లో విగ్రహాలు ప్రతిష్ఠించాలంటే సంబంధిత నియమావళి ప్రకారం, సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని జెఏసీ నాయకులు స్పష్టం చేశారు. "మా పోరాటం ఎవరి వ్యతిరేకం కాదు, స్వతంత్ర సమరయోధుల గౌరవం కాపాడడమే మా లక్ష్యం," అని వారు పేర్కొన్నారు.

# దేవరాపల్లి చెత్తకుప్పను మార్చండి.



ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ.

**అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, అక్టోబర్08,అఖండ భూమి న్యూస్:** దేవరాపల్లి పంచాయతీకి సంబంధించి దేవరాపల్లి నుండి వాలాబు వెళ్ళు మార్గంలో తారురోడ్డు కు అనుకొని, హెల్త్ సెంటర్కు 50 అడుగుల దూరంలో శారదా నది పరివాహక ప్రాంతంలో నిత్యం 100 గ్రామాలకు పైగా ప్రజలు రాకపోకలు సాగిస్తున్న తారురోడ్డు ఆనుకొని ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వలన అనేక రోగాలు ప్రబలుతున్నాయని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అన్నారు. ఈరోజు డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 28న పిజిఆర్సి లో దరఖాస్తు చేసినా ఈ సమస్యకు పరిష్కారం చూపలేదని, ఈ యొక్క డంపింగ్ యార్డ్ వలన నదీపరివాహక ప్రాంతం రోజురోజుకు కప్పబడుతున్నదని ,దీని వలన నదిపరివాహక ప్రాంతం తగ్గి,రానున్న రోజుల్లో రిజర్వాయర్ గేట్లు ఎత్తినప్పుడు దేవరాపల్లి ముంపునకు గురయ్యే ప్రమాదం కూడా ఉందని,అంతే కాకుండా అక్కడ వేస్తున్న చెత్తలో ప్లాస్టిక్,చనిపోయిన సునకాలు,కోళ్లు అనేక వ్యర్థ పదార్థాలు వేయటం వలన అవి బాగా కుళ్లి రసంలా కారి శారదానది నీటి లో కలుస్తున్నందున,ఆ యొక్క శారదా నదికి కిందనున్నటువంటి గ్రామాలు రైతులు, దేవరాపల్లి కి సంబంధించినటువంటి రైతులు,ఈ నీటిలో పశువులు కలగడం, బట్టలు ఉతకడం వంటివి చేస్తుండటం వలన, పశువులకు,మనుషులకు అనేక చర్మ సంబంధమైనటువంటి వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారుల స్పందించి వేరే చోటుకు ఈ చెత్త కప్పను తరలించాలని, లేనిచో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్,పర్యావరణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లకు ఫిర్యాదు చేస్తామని కె.వి.రమణ అన్నారు.

# మోత్కుపల్లి తో మంద కృష్ణ భేటీ....



**హైదరాబాద్ అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు తో ఎంఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ బుధవారం నాడు మోత్కుపల్లి నరసింహులు నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఆడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పే వరకు ఆత్మగౌరవ పోరాటాన్ని నడిపించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అని సంబోధించి, అవమానించడాన్ని నిరసిస్తూ, మాదిగ సామాజిక వర్గం చేస్తున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. మాదిగ సామాజిక వర్గంలో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఆత్మగౌరవ విషయంలో జాతి మొత్తం ఒక్కటై నిలబడాలని పిలుపునిచ్చారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పేవరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు....

# జై భీమ్,జై పూలే,జై భారత్ మంత్రి పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలి : !!



**నల్గొండ అంబేద్కర్ భవన్ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మాదిగ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ పై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వాక్యాలను మహనీయుల ఆశయ సేవా సంఘం మాస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది ఇట్టి సంఘటనపై మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలి లేకుంటే మాదిగ ప్రపంచం మేల్కొని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సత్తా ఏందో చూపిస్తామని మాదిగ జేఏసీ చైర్మన్, మరియు (మాస్) మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం స్టేట్ చైర్మన్ పెరిక కరణ్ జయరాజు హెచ్చరించారు. అంబేద్కర్ భవన్లో ఆయన మాట్లాడుతూ ఇది ముమ్మాటికి మాదిగ జాతి సమాజనీ కించపరిచే విధంగా పరిగణించాల్సి వస్తుందని అన్నారు. బాధ్యత గల మంత్రి తోటి నిమ్న కులాల ను అవమానించడం సరికాదని, దళిత బహుజనుల మధ్య ఐక్యత కు విఘాతం కలుగుతుందని ఇట్టి సంఘటనలు పున్నరావృతం కాకుండా దళితుల ఐక్యంగా ఉండే విధంగా బావ ప్రకటన చేయాలని మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవాధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు చింత శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, మాస్ పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాదు ,కవి రచయిత మోత్కూరు శ్రీనివాస్, డివైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింత లక్ష్మణ్, పుల్లెంల సందీప్ పెరిక నారాయణ, దుప్పెల్లి శేఖర్ ,, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత....



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ యం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పల్లపు హరీష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి బుధవారం నాడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోలా సత్తయ్య గౌడ్ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలతో కలిసి హరీష్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడుబిందెల సైదులు, ప్రధాన కార్యదర్శి చుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్త, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శివరాత్రి అశోక్, సీనియర్ నాయకులు బేజ్జరబోయిన లక్ష్మణ్, పల్లపు సిద్దయ్య, శ్రీనివాస్, శుభరాత్రి ఎల్లయ్య, మహేష్, పల్లపు స్వామి, విజయ్, బొంత విగ్నేష్, హరీష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# నేడు బేడ బుడగ జంగం కులం బోర్డు ప్రారంభోత్సవం

- కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి లోని బేడ బుడగ జంగాల కాలనీలో బోర్డు ప్రారంభోత్సవం కార్యక్రమానికి బేడ బుడగ జంగాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉద్ది సాయిలు హాజీరవుతారని ఆయన ఆధ్వర్యంలో బోర్డు ప్రారంభోత్సవం జరుగుతుందని అనరాసి గిరిని వెంకట్ తెలిపారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు అందరూ మధ్యాహ్నం 3:00 మూడు గంటలకు హాజరు కాగలరని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నానని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం కాలనీ అధ్యక్షులు ఆనరాశి గిర్ని వెంకటి తెలిపారు.

# "తామరపల్లి పంచాయతీకి అభివృద్ధి బాటలో పెద్ద పట్టుం అధికర్మయోగి అభియాన్‌తో గ్రామాలు ముందడుగు వేయాలి"







**రంపచోడవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని నూనెపల్లి మరియు ఎం.బూరుగుబంధ గ్రామాల్లో "అధికర్మయోగి అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**వంశి కుంజం మాట్లాడుతూ**

"కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అధికర్మయోగి అభియాన్ ద్వారా గ్రామాల అభివృద్ధికి మరొక మంచి అవకాశం లభించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పునాది స్థాయిలోనే మార్పు తీసుకురావాలి," అని పేర్కొన్నారు. తన ప్రసంగంలో ఆయన గతంలో ఇదే గ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని, ఇకనైనా ఆ రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను కోరారు. అలాగే గ్రామ ప్రజల అభివృద్ధి కోసం పాఠశాలకు కొత్త భవనం, అంగన్వాడీ కేంద్రాలు, బీటీఎస్ రోడ్లు, పక్కా ఇళ్లు, బాత్‌రూములు, మినీ వాటర్ ట్యాంకులు, వంతెనలు (బ్రిడ్జిలు) నిర్మించాలని, గ్రామ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. తర్వాత అంగన్వాడీ కేంద్రాల్లో తాత్కాలిక సేవా కేంద్రాలను ప్రారంభించిన వంశి కుంజం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఫాందు, పీసీఏ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వంశి కుంజం మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలి. కేంద్రం ఇచ్చిన ఈ అవకాశం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు.

# త్రిపురాంతకం రోడ్డుకు మహర్ధశ 7 కోట్ల నిధులు మంజూరు




**యర్రగొండపాలెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఎరిక్షన్ బాబు కృషితో ఏళ్లుగా ఎదురు చూస్తున్న త్రిపురాంతకం రోడ్డుకు మహర్ధశ కూటమి ప్రభుత్వం ఈ రోడ్డుకు 7 కోట్ల నిధులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి, బీసీ జనార్ధన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# జ్యోతుల చంటిబాబు జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహపూరిత సంబరాలు

వేలాది కార్యకర్తలతో అట్టహాసంగా నిర్వహించిన వేడుకలు %-% చంటిబాబు నియామకం పార్టీకి కొత్త ఉత్సాహం



**గోకవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు జ్యోతుల చంటిబాబు జన్మదిన వేడుకలు ఈ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చంటిబాబును సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమించడంతో, పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ నియామకానికి ఆనందోత్సాహంగా, కార్యకర్తలు చంటిబాబు పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ వేడుకలను పండుగలా జరిపారు. విభిన్న గ్రామాల నుండి బైక్ ర్యాలీలుగా, డీజే సౌండ్లతో ఉత్సాహంగా తరలి వచ్చిన కార్యకర్తలతో వేడుకా ప్రాంగణం సందడిగా మారింది. గోకవరం మండలం, కృష్ణుని పాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రౌతు జోగేశ్వరరావు మాట్లాడుతూ, జ్యోతుల చంటిబాబు మాటల మనిషి కాదు, చేతల మనిషి. ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఎప్పుడూ కార్యకర్తలకు అండగా, అందుబాటులో ఉండేవారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండే నాయకుడు ఆయనే. యువతకు స్ఫూర్తి ప్రదాత, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన వ్యక్తి." అలాగే ఆయన తెలిపారు "మా అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆయన నాయకత్వ సామర్థ్యాన్ని గుర్తించి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో నియమించడం పార్టీకి శుభపరిణామం. రాబోయే రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీవే. చంటిబాబు కార్యకర్తలకు అండగా, వెన్నుదన్నుగా నిలుస్తారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి చిన్ని, ఇజ్జిన కిరణ్ కుమార్, బోలకొండ ప్రసాద్, ధనుంజయ్, బాతు బాపిరాజు, అర్జుల వెంకటేశ్వరరావు, రౌతు సాయి, శేరు శివ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి చార్జింగ్ ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం



**గోకవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గోకవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు పోసిన వెంకటరమణకు చార్జింగ్ ట్రై సైకిల్‌ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నియోజకవర్గంలోని అన్ని దివ్యాంగులకు హలీంకో సంస్థ ద్వారా అవసరమైన పరికరాలను అందజేస్తోంది. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది."

**జ్యోతుల నెహ్రూ వివరించారు,**

ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లు రూ.3,000 నుండి రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు పెంచి, వారి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులు, సబ్సిడీ రుణాలు, ఇతర ప్రోత్సాహక పథకాలులిలి ద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ బాబు, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, భూపాలపట్నం ప్రసాద్, గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి, పాలకుర్తి ఆదినారాయణ, పులపర్తి బుజ్జి, పైల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగుడు పోసిన వెంకటరమణ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇలాంటి సహాయం తన జీవనంలో కొత్త వెలుగుని తీసుకువచ్చిందని" పేర్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** చిత్తూరు జిల్లాలో దేవళంపేటలో దుండగులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించి ప్రజాస్వామ్యానికి మచ్చను మిగిల్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుండే తెలుగుదేశం పార్టీ, సమాజంలో శాంతి, సామరస్యాన్ని భంగం చేసే ఇటువంటి చర్యలను ఎంతమాత్రం సహించదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల ఆత్మగౌరవాన్ని వీధిపాలు చేస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలతో జాతి సమైక్యతను దెబ్బతీస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. దళితుల హక్కుల కోసం పోరాడిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ను అవమానించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. నిందితులను మాత్రమే కాదు వారి వెనక ఉన్న సూత్రధారులను కూడా అరెస్టు చేసి శిక్షించాలన్నారు. దేశ పటిష్టతకు బలమైన రాజ్యాంగం అందించి, దళితుల హక్కుల కై పోరాడిన నాయకుడిగా దేశ ప్రజల మనసులను గెలిచిన అంబేద్కర్ గొప్పతనాన్ని చిల్లర పనులతో చెరపలేరన్నారు

# గరుగుబిల్లిలో వంతెన నిర్మాణంకై పరిశీలన.

-గత ప్రభుత్వంలో నిరాధారనకు గురైన గ్రామాలు

కూటమితోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం

-పెరుమాల నిర్మల,టీడీపీ క్లస్టర్ ఇంచార్జి



**అనంతగిరి, అక్టోబర్08, అఖండ భూమి న్యూస్:** అనంతగిరి మండలంలోని గరుగుబిల్లి ప్రధాన రహదారిపై హై లెవల్ బిడ్జి నిర్మాణం కొరకు బుధవారం ఇంజనీర్ అధికారులతో పరిశీలించినట్టు టీడీపీ అనంతగిరి మండల క్లస్టర్ ఇంచార్జి పెరుమాల నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మండలంలో మారుమూల గరుగుబిల్లి, రొంపల్లి పంచాయతీ గ్రామాల కు వెళ్లాలంటే ఇక్కడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు, సరైన రహదారి మధ్య మధ్యలో వాగులు దాటు కుంటూ ప్రాణాలను అర చేతిలో పట్టుకుని వెళ్లిన్సిన దుస్థితి నెలకొందన్నారు, వర్షా కాలంలో అయితే వాగులపై బిడ్జిలు లెకపోవడంతో అనేకమంది వాగులు దాటే ప్రయత్నంలో ప్రాణాలు పోగొట్టుకున్నరని తెలిపారు. అలాగే గరుగుబిల్లిలో వంతెన నిర్మాణం చేపట్టినట్లు అయితే అనేక గ్రామాలకు మేలు కలుగుతుందాన్నారు, గత వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంతో పాటు మండల,గ్రామ స్థాయిలో స్థానికులైన వైస్సార్సీపీ నాయకులను ఇక్కడ గిరిజనులు గెలిపించిన గడచిన ఇదేళ్లలో ఈ ప్రాంత ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు, కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలలకే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు,అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్లూరి జిల్లా కేంద్రంలో పలుమార్లు పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టరన్నారు,అందులో భాగంగా మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, ప్రస్తుత జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ చొరవతో గత నెలలో గరుగుబిల్లి పంచాయతీ రాళ్ల గెడ్డ వంతెనకు ఇంజనీర్ అధికారులు సుమారు రూ. 1కోటి50లక్షలతో అంచనాలు వేసి పై స్థాయి అధికారులకు పంపించడం జరిగిందన్నారు, మరి కొద్దీరోజులకే గరుగుబిల్లి ప్రధాన రహదారిపై బిడ్జి నిర్మాణ పరిశీలన కోసం ఇంజనీర్ అధికారులు రావడం ఈ ప్రాంత వాసులకు ఎంతో శుభపరిణామం అని కొనియాడారు, ఈ సందర్భంగా ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కిడారి శ్రవణ్ కుమార్ కు ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మండపర్తి తిరుపతి రావు, పడిశెట్టి నక్షత్రమ్మ,పెదపల్లి గన్నరావు,టీడీపీ సీనియర్ నాయకులు పడిశెట్టి సునీత, బూత్ ఇంచార్జిలు శెట్టి అశోక్,పెరుమాల జై రాజు, యువత,తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో సేవా స్ఫూర్తి చాటిన కంబాల శ్రీనివాసరావు కోట్ల రూపాయల విరాళాలతో ఆలయాల అభివృద్ధికి అండ












**గోకవరం, అఅక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గోకవరం, కోరుకొండ, రాజానగరం ప్రాంతాల్లో పలు ఆలయాలలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాల్లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పాల్గొని, తన సేవా స్ఫూర్తిని మరోసారి చాటారు. గోకవరం దేవిచౌక్ కనకదుర్గమ్మ ఆలయంలో 10 లక్షల విరాళం గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దసరా ఉత్సవాలు, అమ్మవారి నూతన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల లైటింగ్ కోసం 10 లక్షల రూపాయలు విరాళంగా అందించాను. అన్న సమారాధనలో లోటు ఖర్చు వస్తే అది కూడా భరిస్తాను" అని తెలిపారు. అలాగే, నూతన రథం తయారీకి దాదాపు కోటి రూపాయలు విరాళం అందించాను, రథం తయారు చేసిన కళాకారులకు పారితోషికం కూడా అందజేశాను అని చెప్పారు. అన్న సమారాధనకు వంటలు వండిన సిబ్బందికి రూ.10,000, క్యాటరింగ్ సిబ్బందికి రూ.10,000, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి రూ.5,000 నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయానికి లక్ష రూపాయల నగదు, టన్ను బియ్యం విరాళం అదే రోజు కోరుకొండ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో కూడా కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకలశంతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కంబాల శ్రీనివాసరావును కమిటీ సభ్యులు పూలమాలలతో సత్కరించి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆయన భక్తులకు స్వయంగా వడ్డించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రతి గ్రామంలో దసరా ఉత్సవాలు ఈ విధంగా విశేషంగా జరుపుకోవడం ఆనందంగా ఉంది. దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మికతకు కేంద్రబిందువులు కావాలి" అని పేర్కొన్నారు. అలాగే ఆయన రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయానికి లక్ష రూపాయల నగదు, అన్న సమారాధనకు టన్ను బియ్యం విరాళంగా అందించారు. దేవి అభయాంజనేయ స్వామి ఆలయానికి 400 కిలోల బియ్యంతరువాత రాజానగరం మండలం నందరాడ గ్రామంలోని దేవి అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు, ఆలయానికి రంగులు వేయించడానికి లక్ష రూపాయలు, అన్న సమారాధనకు 400 కిలోల బియ్యం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. సేవా ధ్యేయంతో ముందుకు కంబాల శ్రీనివాసరావు దేవాలయాల అభివృద్ధి, భక్తుల సేవా కార్యక్రమాల్లో నిరంతరంగా పాల్గొంటూ, కంబాల శ్రీనివాసరావు సామాజిక సేవా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతీ ఉత్సవంలో భక్తులకు అండగా నిలిచి, తన సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.

# ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనపై అధికారులపై చర్యలు తీసుకోండి ఆదివాసి సంక్షేమ పరిషత్ విజ్ఞప్తి




అల్లూరి జిల్లాలో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు, భూ ఆక్రమణలు, పోలవరం పరిహారం దోపిడీపై ఎం.సి.ఎస్.టి దృష్టికి ఫిర్యాదు

**రంపచోడవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏజెన్సీ చట్టాలను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ %-% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేశారు. ఇటీవల అక్టోబర్ 6, 7 తేదీల్లో ఏలూరు జిల్లా కె.ఆర్.పురం ఐ.టి.డి.ఏ పరిధిలో పర్యటించిన జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ (ఎన్.సి.ఎస్.టి ) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అల్లూరి జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలపై వినతిపత్రాలు అందజేసి ఆయన వివరాలు తెలిపారు. కుంజ శ్రీను మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం 5వ షెడ్యూల్ ప్రాంతం. ఇక్కడ 1/70 చట్టం (%ూ=ూ౧%) అమలులో ఉంది. ఈ చట్టం ప్రకారం నాన్ ట్రైబల్స్ భూములను కొనుగోలు చేయడం, అమ్మడం, బదలాయించడం పూర్తిగా నిషేధం. అయినప్పటికీ భూముల మార్పిడి, ఆక్రమణలు, వ్యాపార స్థాపనలు జరుగుతున్నాయి" అని తెలిపారు. అయన వివరించారు ప్రభుత్వ స్థలాలు, ఆర్ %ఐ% బి భూములు, ఆదివాసి భూములు నాన్ ట్రైబల్స్ చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. బాహ్య ప్రాంతాల నుండి వలస వచ్చిన వారు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరుచుకుని అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారు. అధికారులు ఈ ఉల్లంఘనలను గుర్తించినప్పటికీ కూల్చివేయకపోవడం విచారకరం. కొందరు అధికారులు నాన్ ట్రైబల్స్ తో ముడుపులు తీసుకుని సహకరిస్తున్నారు" అని ఆరోపించారు.అలాగే, ఆయన తెలిపారు "మేము గతంలోనే ఎన్.సి.ఎస్.టి కి ఎల్.టి.ఆర్ వైలేషన్లపై ఫిర్యాదు చేసాము. కానీ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చారు. ఎస్.డి.సి వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోందని చెప్పినా, వేలాది కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అల్లూరి జిల్లాలో 1000కి పైగా నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాల జాబితాను కమిషన్‌కి అందజేశాము," అని వివరించారు. అదనంగా ఆయన తెలిపారు "పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన దేవిపట్నం, పోలవరం, చింతూరు, వరరామచంద్రపురం, కూనవరం, ఎటపాక, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయల పరిహారం పొందారు. అధికారుల సహకారంతో ప్రభుత్వ ధనం దోచిపెట్టారు" అని పేర్కొన్నారు. అయన కమిషన్‌కు పోలవరం భూకుంభకోణం, నాన్ ట్రైబల్స్‌కి చెల్లించిన కోట్ల రూపాయల పరిహారాల వివరాలు, ఆధార పత్రాలు, జాబితాలను అందజేశారు.

**అలాగే ఆయన వెల్లడించారు**

"రంపచోడవరం నియోజకవర్గంలో మైనింగ్ మాఫియా చెలరేగిపోతోంది. ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్‌కి అర్హతలు లేకపోయినా స్థానిక అధికారులు ఎన్‌ఓసీలు ఇస్తున్నారు. ఉదాహరణగా నరసాపురం బ్లాక్ మెటల్ క్వారీ వివరాలు సమర్పించాము. ఈ విషయంలో ఎన్.సి.ఎస్.టి జిల్లా కలెక్టర్‌కు నోటీసులు పంపినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు," అని అన్నారు. "ఎన్.సి.ఎస్.టి నోటీసులను పట్టించుకోని అల్లూరి జిల్లా కలెక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఆయన కమిషన్‌ను కోరారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందిస్తూ, ప్రస్తావించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాము" అని హామీ ఇచ్చినట్లు కుంజ శ్రీను వెల్లడించారు. కుంజ శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 7995036822

# ప్రభుత్వ వైద్యుల సమ్మెతో అందని వైద్య సేవలు

హాస్పిటల్ కి పరిమితమైన104 అంబులెన్స్

ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

కూటమి ప్రభుత్వము తక్షణమే సమస్యలను పరిష్కరించాలి





**పుల్లల చెరువు అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెతో గ్రామాల్లో వైద్య సేవలు అందడం లేదు. పుల్లల చెరువు మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు విధులకు హాజరు కాకపోవడంతో ఆసుపత్రులకు వచ్చే రోగులతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో వివిధ ప్రాంతాల నుంచి ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను ఒక్కొక్క ఆసుపత్రికి ప్రభుత్వం కేటాయించి తాత్కాలిక వైద్య సేవలు అందిస్తుంది. వైద్యులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెతో గ్రామంలో ప్రజలుకి సరైన వైద్యం అందక ఎన్నో తీవ ఇబ్బందులు పడుతున్నారు రోజు హాస్పిటల్ కి ప్రజలు ఎన్నో ఇబ్బందులతో వస్తారు అలాగే వర్షాకాలం కావడంతో సీజనల్ జ్వరాలు తో పాటుసీజనల్ జ్వరాల వ్యాధులలో ముఖ్యంగా జలుబు, ఫ్లూ, డెంగ్యూ, మలేరియా, ఆర్ ఎస్ వి వంటివి ఉంటాయి, ఇవి వాతావరణ మార్పులు, పెరిగిన తేమ, వైరస్‌లు, దోమల వ్యాప్తి వంటి కారకాల వల్ల వస్తాయి. ఈ జ్వరాలతో పాటు దగ్గు, జ్వరం, శరీర నొప్పులు, విరేచనాలు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సమస్యలతో ఎంతోమంది ఆసుపత్రికి వస్తారు. అలాంటి సమయంలో డాక్టర్లు లేకపోవడంతో నిస్సహాయంతో వెనుతిరిగి వెళుతున్నారు. దీంతోపాటు గ్రామాల్లో ప్రతిరోజు ఏదో గ్రామంలో 104 ద్వారా వైద్యశాల అందించే విషయంలో గ్రామస్తులకు వైద్య సేవలందడం లేదు. ఒక ఆసుపత్రికి ఇద్దరు వైద్యాధికారులు ఉంటే ఒకరు ఆసుపత్రిలో వైద్య సేవలందించగా మరొకరు 104 ద్వారా గ్రామంలోకి వెళ్లి వైద్య సేవలు అందించేవారు. ఆసుపత్రికి మాత్రమే తాత్కాలికంగా వైద్యులను ప్రభుత్వం అందుబాటులో ఉంచినప్పటికీ గ్రామాల్లో వైద్యసేవందించేందుకు వైద్యులు లేకపోవడంతో 104 వాహనాలు ఆసుపత్రికే పరిమితమయ్యాయి. దీంతో గ్రామాల్లోని వివిధ రోగాల బారిన పడుతున్న ప్రజలకు వైద్య సేవలందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కూటమి




ప్రభుత్వం వైద్య అధికారుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టి ప్రజలకు సకాలంలో అన్ని వైద్యశాల అందించేలా ప్రజలు కోరుతున్నారు.

# ఏరియా వైద్యశాలకు స్వచ్ఛాంధ్ర అవార్డులు





**యర్రగొండపాలెం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అందించిన సేవలకు పురస్కారం లభించిందని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా తెలిపారు. ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన జిల్లా స్థాయిలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర 2025 అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా పురస్కారాలు ప్రదానోత్సవంలో యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పురస్కారం దక్కింది. ఈ మేరకు కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉడా చైర్మన్ రియాజ్, డిసిహెచ్ శ్రీనివాస్ నాయక్లల చేతుల మీదుగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యాకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా వైద్యశాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల పారిశుద్ధ్య కార్మికుల కృషి, వైద్యులు అందించిన సేవలు, ప్రజల సహకారం, స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహం, ప్రజాప్రతినిధులు పరిశుభ్రతపై నిర్వహించిన కార్యక్రమాల వల్ల అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరిస్తూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వైద్యశాలను రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. త్వరలో జిల్లా కలెక్టర్ రాజాబాబు వైద్యశాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చలపతినాయక్, షేక్ ముబీన, పద్మావతి, విజయకుమారి, మనోజ్ ఖన్నా, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎక్కడా లేని స్మార్ట్ ఫీచర్ పార్క్







- క్రికెట్ బాక్స్, యాప్ ఆధారిత లైటింగ్ సిస్టం

- మరో రెండు థీమ్ పార్క్ లు సిద్ధం చేస్తున్నాం

- వైసిపి హయాంలో చీకట్లు ..

కూటమి ప్రభుత్వంలో వెలుగులు

- జనం ఉన్నచోటకే అభివృద్ధిని తీసుకెళ్తున్నాం

- గత పాలకుల మాదిరిగా -ఆర్భాటం చేయడం లేదు

- ఎస్ బి ఐ కాలనీ పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆదిరెడ్డి వాసు...ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా స్థానిక ఎస్ బి ఐ కాలనీలో స్మార్ట్ ఫీచర్ పార్క్ ఏర్పాటుచేశామని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. క్రికెట్ బాక్స్ తో కూడిన ఈ పార్క్ లో వెలుగులు యాప్ ఆధారితంగా ఏర్పాటుచేశామని తెలిపారు. బుధవారం ఉదయం ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కల్సి స్మార్ట్ ఫీచర్ పార్క్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ స్థానికులు దీని నిర్వహణ చూసుకోడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎక్కడో ఒక పార్క్ అభివృద్ధి చేసి, దాన్ని చూడ్డానికి అక్కడకు రండి అని జనాలకు చెప్పేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక జనం ఉన్నచోటకే అభివృద్ధి తీసుకెళ్తున్నామని చాల గర్వంగా చెబుతున్నామని ఎమ్మెల్యే వాసు అన్నారు. అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదం కల్గిస్తున్నామన్నారు. చెప్పినట్టే చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. వైసిపి వాళ్ళలా కంబాల చెర్వు పార్క్ ఒకటే అభివృద్ధి చేసి, అలా చేసాం ఇలా చేసాం అని చెప్పకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక ఫేజ్ వన్ లో ఏడు పార్కులు అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రాజమండ్రిలో బాక్స్ క్రికెట్ లో నెంబర్ వన్ ఆ పార్కులో ఉందన్నారు. ఇదేదో ప్రయివేటు సైట్స్ లో ప్రయివేటు ఏజన్సీ నడిపేది కాదన్నారు. కార్పొరేషన్ వాళ్ళు అభివృద్ధి చేసిన పార్క్ లో బాక్స్ క్రికెట్ ఉందన్న విషయం అందరూ గమనించాలన్నారు. అలాగే షటిల్ కోర్టు, చిల్డ్రన్స్ ప్లే , అవుట్ డోర్ జిమ్ , చుట్టూ లైటింగ్, వాకింగ్ ట్రాక్ అండ్ గ్రీనరీ, ఆటోమేటిక్ యాప్ కంట్రోల్ లైటింగ్ వంటివన్నీ ఈ పార్కులో ఉన్నాయని ఎమ్మెల్యే వాసు వివరించారు. గతంలో వైసిపి వాళ్ళు చీకట్లో ఉంచారని, ఇప్పుడు కూటమి వెలుగులు నింపిందని ఆయన ఎద్దేవా చేసారు. యాప్ ద్వారా లైటింగ్ ఆపడం, వెలిగించడం చేసి చూపించారు. క్రికెట్ ప్లేయర్ విరాట్ కోహ్లీ స్టాట్యూ మాదిరిగా ఒక బొమ్మ తయారుచేసి కూర్చున్నట్లు ఉందని, ఇది కూడా సెల్ఫీ పాయింట్ అవుతుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. అన్ని పార్కులు అభివృద్ధి చేస్తామని, అతి దగ్గరలో థీమ్ బేస్డ్ పార్కులు రెండు ప్రారంభించుకో బోతున్నామని ఆయన అన్నారు. నిర్వహణ కూడా స్థానిక ప్రజలు బాధ్యతగా తీసుకుంటే ఇంకా బాగుంటుందని అన్నారు. ఇన్ని కార్యక్రమాలు చేసున్నా సరే, గత వైసిపి వాళ్ళ మాదిరిగా లైట్స్ కింద ఫోటో, బటన్ నొక్కినట్లు ఒక ఫోటో పెట్టుకోవడం లేదని అన్నారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా సింపుల్ గ ప్రారంభించామని ఆయన తెలిపారు.

**అభినందనీయం : సోము వీర్రాజు**

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత స్కీమ్ లో నగరాల సుందరీకరణ చేయాలన్నది లక్ష్యమన్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే వాసు 30పార్కులను డిజైన్ చేసి అభివృద్ధి చేసి, అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదకర వాతావరణం అందించాలని భావించడం అభినందనీయమని అన్నారు. పార్కులు అభివృద్ధి చేయడమే కాకుండా స్థానిక పెద్దల సహకారంతో నిర్వహణ చేపట్టడం ఆనందించదగ్గ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోడు గుర్రాల స్వారీగా రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం

-వైసిపి వాళ్ళు స్థాయి మరిచి బూతులతో స్వారీ చేస్తున్నారు

-పేర్ని నాని లాంటి వాళ్ళు గాడి తప్పడం శోచనీయం

-ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా ఎదగాలనుకోవడం అపోహే



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమంతో జోడుగుర్రాల స్వారీ చేస్తుంటే, వైసిపి వాళ్ళు బూతులతో స్వారీ చేస్తున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు విమర్శించారు. స్థాయిని మరిచి ఇష్టంవచ్చినట్లు బూతులు మాట్లాడ్డం దారుణమన్నారు. స్థానిక క్వారీ ఏరియాలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలిష్డ్ గా మాట్లాడే పేర్ని నాని లాంటి వాళ్ళు కూడా గాడి తప్పుతున్నారని అన్నారు. గతంలో రూ 3000పెన్షన్ ఇవ్వడానికి ఏడాదికి రూ 250చొప్పున పెంచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన మాట ప్రకారం రూ 4000కు పెంచిందన్నారు. వైసిపి హయాంలో ఆటో డ్రైవర్స్ కి రూ 10,000 ఇస్తే, కూటమి ప్రభుత్వం రూ 15,000 ఇచ్చిందని సోము వీర్రాజు గుర్తుచేసారు. రాష్ట్రంలో అప్పులు ఎలా తెస్తారు, ఏం జరుగుతోంది, ఎలా జరుగుతోంది అనే విషయాలు ఐదేళ్ల ప్రభుత్వం నడిపిన జగన్మోహన్ రెడ్డికి బాగా తెలుసునని సోము వీర్రాజు పేర్కొన్నారు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి టైం లో చేసిన అప్పులు అంతాఇంతా కాదన్నారు. డీవియేషన్ కూడా ఎంతో ఉందన్నారు. అభివృద్ధి చూసుకుంటూ సంక్షేమం కూడా చూసుకుంటూ ప్రభుత్వం నడపాలని, అయితే వైసిపి హయాంలో నడిచిన తీరు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ లో కేంద్రం ఏవిధంగా సహకరిస్తోంది, అనేది చూడాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చిన మాదిరిగా అప్పు ఇచ్చామని, అప్పు సహజమని, ఇప్పుడు కూడా అప్పు ఇస్తున్నామని సోము వీర్రాజు అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి పోలవరానికి చేసినదానికంటే అదనంగా అడ్వాన్స్ ఇస్తున్నామని, అలాగే కేపిటల్ కి అడ్వాన్ ఇస్తున్నామని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ కి రూ 11000కోట్లకు రూ 8000కోట్లు రిలీజ్ చేశామని ఆయన తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మీ ప్రతిపక్షం అవసరం లేదని, బూతుల పక్షం అవసరం లేదని జగన్ నుద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. చాలా చేశామని కౌన్సిల్లో చెబుతూ ఉంటారని, మరి చేస్తే 11సీట్లే ఎందుకు వచ్చాయని సోము వీర్రాజు ప్రశ్నించారు. దీనిపై కొంతకాలం ఆత్మవిమర్శ చేసుకోవాలని, విశ్రాంతి తీసుకుని జ్ఞానోదయం కలగాలని, యోగా చేసుకోవాలని ఆయన హితవుపలికారు. అప్పుడు మంచి ఆలోచనలు వస్తాయన్నారు. అది మానేసి మేము వస్తే అదిచేస్తాం ఇది చేస్తాం అంటే ఎలాగన్నారు. వెంకన్నబాబు నెయ్యి రూ 420కి కొనడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, 'ఫోర్ ట్వంటీ' కి ఎలా వస్తుందని, అంటే 'ఫోర్ ట్వంటీ' మనస్తత్వమా అని ఆయన మండిపడ్డారు. కనీస ఇంగితజ్ఞానం ఉండాలికదా అన్నారు. ఇన్ని తప్పులు చేసాక భగవంతుడు శిక్షించాక ఇంకా పెద్ద మాటలు, డాంబికాలు మాట్లాడవద్దని, బూతులు మాట్లాడొద్దని ఆయన హితవు పలికారు. జరుగుతున్న అభివృద్ధిని స్పష్టంగా అర్ధం చేసుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా ఎదగాలనుకోవడం అపోహే కాగలదని సోము వీర్రాజు అన్నారు. తగినన్ని సీట్లు రాకుండా ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో లిక్కర్ తయారీదారుగా ఉన్న వ్యక్తి పొరపాటున టిడిపిలో చేరి అదే ఒరవడి కొనసాగించడంతో ఎట్టకేలకు గుర్తించారని, అయితే ఇది కూటమి ప్రభుత్వానికి సంబంధం లేదని సోము వీర్రాజు స్పష్టం చేసారు. వైసిపి హయాంలో లిక్కర్ తయారీలో ప్రభుత్వానికి సంబంధం ఉందని, ఎందుకంటే ఫ్యాక్టరీలు లీజుకి తీసుకున్నారని, వాళ్ళే తయారుచేసి, వాళ్లే అమ్మారని, ఆయన పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులు కాకుండా నగదు చెల్లింపులు జరిపించుకున్నారని ఇదే పెద్ద స్కామ్ అని అన్నారు. గత ప్రభుత్వానికి లిక్కర్ తయారుదారుకి సంబంధం ఉందని ఆయన అన్నారు. బిజెపి అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ మాట్లాడుతూ స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అందరూ ఈ దేశంలో ఉత్పత్తి చేసిన వాటినే వినియోగించాలని అన్నారు. స్వదేశీ వస్తువులు కొనుగోలు ద్వారా మనదేశం ఆర్ధికంగా బలపడుతుందని, పారిశ్రామికంగా ముందుకు వెళ్తుందని అన్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ పేరిట ప్రతిజిల్లాలో కూడా ఒక ఉత్పత్తిని గుర్తించి వాటినే వినియోగించేలా చైతన్యం కలిగిస్తామని ఆయన తెలిపారు.

# ఓట్ల దొంగ గద్దె దిగాల్సిందే

-పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు జేడీ శీలం ధ్వజం

-టీకే ఆధ్వర్యంలో ఓట్ చోర్..

గద్దె చోడ్" పేరుతో సంతకాల సేకరణ ప్రారంభం

-పలువురు కాంగ్రెస్ లో చేరిక







**రాజమహేంద్రవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్ల దొంగ తనానికి పాల్పడి ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించిందని రాష్ట్ర పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు జేడీ శీలం ఆక్షేపించారు. బుధవారం స్థానిక పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కల్యాణ మండపం లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి తదితరుల కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. బీహార్ లో 60 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపించారు. కర్నాటకలో 6 వేల ఓట్లు తొలగించారని , నకిలీ ఓట్లు భారీగా నమోదు అయ్యాయని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం చేష్టలుడిగి చూస్తోందని తీవ్రంగా ఆక్షేపించారు. జరిగిన లోపాలపై ఈసీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తే మౌనం వహిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఇచ్చిన " ఓట్ చోర్..గద్దె చోడ్" నినాదంతో తూర్పు గోదావరి జిల్లాలో లక్షసంతకాల సేకరణ ఉద్యమాన్ని చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఐదు డిమాండ్లతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ సంతకాల సేకరణ చేస్తున్నామని చెప్పారు. దేశ వ్యాప్తంగా 5 కోట్ల సంతకాలను రాహుల్ గాంధీ నేతృత్వంలో ఈసీ కి అందజేస్తామని తెలిపారు. ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచాలని, ఓటరు జాబితాలో చేసిన మార్పులు చేర్పులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే ఫిర్యాదు వ్యవస్థను అందుబాటులో ఉంచాలని , ఎన్నికల ముందు ఓట్ల మార్పులు, చేర్పులు చేయరాదని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ఓట్లు తొలగించిన అధికారులు, ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల దొంగలు గద్దె దిగాల్సిందేనని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో జేడీ శీలం సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి విశ్వేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సాదర స్వాగతం పలికారు. ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ పాలక్ వర్మ మాట్లాడుతూ బీహార్, కర్నాటక, మహారాష్ట్రలో జరిగిన ఓట్ల దొంగతనం, నకిలీ ఓట్ల నమోదుపై గణాంకాలతో వివరించారు. ఈ విధానం ప్రజల హక్కులను కాల రాసిందని, తద్వారా భారత ప్రజా స్వామ్యాన్ని నిర్వీర్యం చేసిందని ఆమె దుయ్యబట్టారు. బీహార్ లో సాలీనా రూపాయి లీజుకు 150 ఎకరాలను ప్రభుత్వం కట్టబెట్టిందని ఆరోపించారు.దేశంలో ముగ్గురు బడా వ్యాపారుల కన్నుసన్నలలో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. కర్నాటకలో మహదేవ్ పురలో చిన్న గది లాంటి ఇంట్లో సుమారు 60 నుంచి 80 నకిలీ ఓట్లు నమోదు చేశారని, ఆ ఇల్లు బీజేపీకి చెందిన వ్యక్తికి చెందినదని పాలక్ వర్మ దుయ్యబట్టారు. అనంతరం పేపర్ మిల్లు వద్ద టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జేడీ శీలం ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కె.శివాజీ, అరిగెల అరుణ కుమారి, మార్టిన్ లూథర్, అమరజహా బేగం, బాలేపల్లి మురళీధర్, బోడా వెంకట్, మోతా శారద,బేగ్, డాక్టర్ వడయార్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి బాధకారం న్యాయవాదిప%శీ%డు తిరగటి



**కాకినాడ జిల్లా అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దేశంలో రాజ్యంగాన్ని, వాటి హక్కులను, ప్రజలను రక్షించే సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి యావత్తు దేశం యొక్క భౌతిక అస్థిత్వం పై జరిగిన దాడిగా భావిస్తున్నాము. సంధార్బం ఏమైనప్పటికి ప్రధాన న్యాయమూర్తి పై చెప్పులు విసరడ%శీ% అనేది క్షమించరాని నేరం అని యువ న్యాయవాది ప%శీ%డు తిరగటి అన్నారు. దీన్ని దేశ%శీ%లో ప్రతి పౌరులు ఖండించాలని మరియు ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చట్టాలు తీసుకోచ్చి దేశ ఉన్నత ధర్మాసనం తాలూక గౌరవాన్ని కాపాడాలని ఈ సంధార్బంగా ప%శీ%డు తిరగటి అభిప్రాయపడ్డారు.

## ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలి

ప్రజాసంఘాల డిమాండ్.



**ఆలమూరు, అక్టోబర్ 8( అఖండ భూమి న్యూస్):** జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని కోరుతూ ఆలమూరు మండల ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వేదికగా సిపిఐ ఆలమూరు మండల కార్యవర్గ సభ్యులు వి.శామ్యూల్ అధ్యక్షతన బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. విద్య, వైద్యం అన్ని రంగాల్లో మండలానికి చెందినవారికి రాజమహేంద్రవరంతోనే అనుబంధం ఉండటంతో పాటు అమలాపురం దూరంగా ఉండటం వల్ల మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణకు తగిన ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ నుంచి మండలాన్ని తూర్పుగోదావరిలో కలపాలని తీర్మానాలు పంపిస్తామన్నారు. రైతులు,విద్యార్థులు, ఉద్యోగులు, పెన్షనర్లు అందరూ ఉద్యమానికి మద్దతు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సత్తిబాబు,వ్యవసాయ కార్మిక సంఘం నుండి కె.రామకృష్ణ,బి.స్.పి. నుండి గుర్రపు కొత్తియ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, అధ్యక్షులు వెంకట్,రిటైర్డ్ ఉపాధ్యాయులు కొపనాతి శ్రీనివాసరావు, మధుసూదనరెడ్డి, యేసురాజు,దడాల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

ఐటీడీఏ పీవో కు ఎంపీపీ విజ్ఞప్తి



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ బడుగు రమేష్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణిశ్రీపూజ కు ఎంపీపీ బడుగు రమేష్ విజ్ఞప్తి చేశారు. ఐటీడీఏ నూతన పిఓగా బాధ్యతలు స్వీకరించాక మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజను ఎంపీపీ బడుగు రమేష్ కలిసి మండల కేంద్రంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను విన్నవించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా కాకరపాడు హైవే నుండి కొయ్యూరు వరకు 5కి. మీ. మేర రోడ్డు విస్తరణ చేయాలని, ఈ మధ్యలో గల రెండు వంతెనలను ఆధునికరించాలని, రాజేంద్రపాలెం నుండి శనివారపుపాడు ఆయకట్టు ప్రాంతానికి, అలాగే స్మశాన వాటికకు వెళ్లేందుకు అవసరమైన రాజేంద్రపాలెం కాలువ వద్ద వంతెన నిర్మించాలని మంప పంచాయతీ కేంద్రం నుండి గొడుగులమ్మబంద గ్రామానికి గ్రామానికి 6 కి.మీ. మేర రోడ్డు నిర్మించాలని కోరారు. అలాగే పలు గ్రామాలలో తాగునీరు, సాగునీరు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని విన్నవించారు. దీనిపై పిఓ తిరుమణి శ్రీపూజ సానుకూలంగా స్పందించినట్టు ఎంపీపీ వివరించారు. వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, చీడిపాలెం సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, వైసిపి నేతలు గోకిరి చిన్నారావు, కోడా రాజబాబు తదితరులతో కలిసి పిఓ తిరుమణి శ్రీపూజను దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బోయ కార్తీక్ పుట్టినరోజు వేడుకలు



**దేవనకొండ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో పుట్టినరోజు వేడుకలు ఆనందంగా, ఉత్సాహంగా జరిగాయి. తెర్నేకల్ గ్రామానికి చెందిన బి. ప్రతాప్, బి, జ్యోతి దంపతుల, కుమారుడు బి.కార్తీక్ జన్మదిన వేడుకలు వారింటి వద్ద బంధువులు, స్నేహితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పుట్టినరోజు బాలుడికి తల్లిదండ్రులు ప్రేమగా ఆశీర్వదించారు. కేక్ కట్ చేస్తూ కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. పిల్లలతో పాటు పెద్దలు కూడా ఆటలు, పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంధువులు, స్నేహితుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారికి మంచి భవిష్యత్తు కోరుకున్నారు. వేడుకలతో ఇంటి పరిసరాలు పండగ వాతావరణాన్ని సంచరించుకున్నాయి. స్థానికులు ఈ వేడుకను ప్రత్యేకంగా ప్రశంసించారు.

## కొమ్మికలో ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవం





**కొయ్యూరు-అల్లూరి జిల్లా అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు కొయ్యూరు మండలంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్ఎస్ఎస్ శతజయంతోత్సవాల సందర్భంగా చింతపల్లి ఖండ పరిధి కొమ్మిక ఉప మండలంలో ఉప మండల ప్రముఖ్ మర్రి అర్జునుడు, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు అప్పలరాజు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు ఆర్ఎస్ఎస్ వస్త్రధారణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తగా ఆర్ఎస్ఎస్ అల్లూరి జిల్లా శారీరక ప్రముఖ్ నాగబాబు వ్యవహరిస్తూ ఆర్ఎస్ఎస్ విధి విధానాలు, సంఘం నిర్వహించే పనులు ప్రాముఖ్యత వివరించారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి దైవభక్తి నింపడమే ఆర్ఎస్ఎస్ సంఘం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చింతపల్లి ఖండ కార్యకారిణి డివిడి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, ప్రధాన కార్యదర్శి డి పద్మరాజు, ఎస్ఎస్ఎఫ్ మండల కన్వీనర్ మాదల శ్రీను, వనవాసి కళ్యాణ్ ఆశ్రమ జిల్లా ధర్మ ప్రచారక్ పొట్టిక జోగురాజు తదితరులతో పాటు పలువురు సంఘ సభ్యులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## హై వే రోడ్డు బాధితుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కారం

నూతన ఐటిడిఏ పి ఓ తిరుమణి శ్రీపూజ హామీ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కొంతకాలంగా పరిష్కారం కాలేని జాతీయ రహదారి ( హై వే రోడ్డు) లో భూములు కోల్పోయిన రైతుల సమస్యలను పరిష్కారం చేస్తామని నూతన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీపూజ తెలిపారు. కొయ్యూరు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాతీయ రహదారి నిర్మాణంలో పేద మాకవరం, వలసంపేట గ్రామాలకు చెందిన గిరిజన, గిరిజనేతర రైతులు భూములు కోల్పోయిన రైతులకు పి ఓ ఇక్కడ కోర్టు నిర్వహించారు. స్థానిక ఇంచార్జి తహసీల్దార్ కుమారస్వామి తో చర్చించి ఏయే ప్రాంతంలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందలేనిది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పి ఓ ఆయా రైతులతో మాట్లాడుతూ భూముల కేటాయింపు ప్రక్రియ విషయంలో మంజూరు చేయాల్సిన పరిహారం వారం లోగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పి ఓ తిరుమణి శ్రీపూజ రైతులకు తెలియజేసారు. పి వో సందర్శనలో ఇంచార్జి తహసీల్దార్ కుమార్ స్వామి, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆలమూరు జూనియర్ కళాశాలను పరిశీలించిన ఆర్డీవో పి శ్రీకర్



**ఆలమూరు, అక్టోబర్ 8( అఖండ భూమి న్యూస్):** ఆలమూరు జూనియర్ కళాశాలను బుధవారం ఆర్డీవో పి శ్రీకర్ సందర్శించారు. సరిహద్దుల్లో జరుగుతున్న గోడ నిర్మాణాన్ని, సరిహద్దులను పరిశీలన చేశారు. స్థానిక వీఆర్వోని వివరాలు అడిగి తెల్సుకున్నారు. నిర్మాణం జరిగిన ప్రదేశంలో ఉన్నదంతా కళాశాల స్థలమేనా?లేక పుంతదారి ఏమైనా ఉందా? అని ఆర్డీవో వీఆర్వోను వివరాలు అడిగారు. వీఆర్వో రికార్డుల ప్రకారం ఇదంతా కళాశాలకు చెందిన స్థలమేనని ఆర్డీవోకు తెలియజేశారు. తదుపరి ఆర్డీవో కళాశాలలో తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి కళాశాలకు గతంలో అదనపు తరగతి గదులను మంజూరు చెయ్యడం జరిగిందని, వాటి నిర్మాణం వెంటనే ప్రారంభిస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్డీవోకు తెలుపగా ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తప్పకుండా తీసుకువెళతానని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.జె ప్రకాష్ బాబు, సలాది నాగేశ్వర్రావు, గారపాటి త్రిమూర్తులు, గారపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కృష్ణమూర్తి, పెద్దమాదన్న సేవలు మరువలేనివి



**క్రిష్ణగిరి అక్టోబర్ 8 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ మండల మాజీ కార్యదర్శి కామ్రేడ్ జె కృష్ణమూర్తి పెద్ద మాదన్నల సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని బోయ బొంతిరాళ్ల గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు స్వర్గీయ జె.కృష్ణమూర్తి పెద్ద మాదన్నల వర్ధంతి సందర్భంగా సిపిఐ నాయకులు గ్రామానికి చేరుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వర్ధంతి సభలో సీపీఐ నేత రామాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ జె.కృష్ణమూర్తి పెద్ద మాదన్నలు మండలంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా పేద ప్రజలకు అన్యాయం జరిగితే ధైర్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించారని గుర్తు చేశారు. మండలంలో మారుమూల గ్రామమైన బోయ బొంతిరాళ్ల గ్రామం నుండి బస్సు సౌకర్యం లేకపోయినా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా, మండల కేంద్రాలలో పేదల పక్షాన ధర్నాలు నిర్వహించారని సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న నాయకులు ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసిన వారు ఏ మాత్రం భయపడక పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగించారని సిపిఐ నాయకులు తెలిపారు. కామ్రేడ్ జె కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో పెద్ద మాదన్నల వర్ధంతి సందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ సిపిఐ నాయకులు జె.రవి మోహన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటారి కొండ సర్పంచ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు, నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య సహాయ కార్యదర్శి రాధాకృష్ణ డోన్ కార్యదర్శి నారాయణ డోన్ సహాయ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## “ఆదివాసీ హక్కుల సాధనకు 13న చలో ఐటిడిఏ విజయవంతం చేయండి %-% గిరిజన సంఘం పిలుపు”



**రంపచోడవరం, అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ఉద్యోగ రిజర్వేషన్లు, చట్టాల అమలుకు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు బలమైన పిలుపునిచ్చారు. రాజవొమ్మంగి మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయడం గిరిజనుల రాజ్యాంగ హక్కు. ఈ న్యాయబద్ధమైన డిమాండ్ సాధన కోసం 13న రంపచోడవరం ఐటీడీఏ వద్ద జరగనున్న చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని గిరిజనులు భారీ స్థాయిలో విజయవంతం చేయాలి” అని పిలుపునిచ్చారు.

**లోతా రామారావు మాట్లాడుతూ**

“ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఉద్యోగాలను గిరిజనులతోనే భర్తీ చేస్తామనే హామీ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలుకాలేదు. ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ నియామకాల్లో గిరిజన యువతకు తీవ్ర అన్యాయం జరిగింది. కనుక ఇకనైనా గిరిజన యువత మేల్కొని ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలి,” అని స్పష్టం చేశారు. అదేవిధంగా పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం (ఎఫ్ ఆర్ ఎ), 1/70 చట్టం వంటి గిరిజనులకు రక్షణ కల్పించే చట్టాలు సరైన విధంగా అమలవడం లేదని, ఈ చట్టాలను సమగ్రంగా అమలు చేయించేందుకు ప్రతి ఆదివాసీ ఒక యోధుడిలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “ఇది కేవలం ఉద్యోగాల పోరాటం మాత్రమే కాదు, మన గిరిజన గౌరవం, మన భూములు, మన భవిష్యత్తు కోసం చేసే చారిత్రాత్మక ఉద్యమం” అని లోతా రామారావు పేర్కొన్నారు. ఆదివాసి హక్కులు, ఉద్యోగాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే చలో ఐటిడిఏ కార్యక్రమంలో గిరిజన యువత, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## అడ్డురి లక్ష్మన్ పై చేసిన వ్యాఖ్యలను కండిస్తూ పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని నిరసన

మాదిగ హక్కూల దండోరా ఆధ్వర్యంలో కార్యక్రమం





**బెల్లంపల్లి అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో అడ్డురి లక్ష్మణ్ పై చేసిన వాక్యాలను ఖండిస్తూ పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం చేసారు.బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజానర్సు మాట్లాడుతూ...దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ పై మరొక మంత్రి అయినటువంటి పొన్నం ప్రభాకర్ వక్రంగా అడ్దూరు లక్ష్మణ్ ని దూషించడం సరికాదని,దీనికి వెంటనే పొన్నం ప్రభాకర్ కు లక్ష్మణ్ కి క్షమాపణ చెప్పాలని తెలిపారు.అలాగే మా మాదిగ సమాజానికి వర్గానికి చెందిన ఓట్లు కూడా నాయకులు పాల్గొన్నారు మీకు వేశామని ఈ విషయం మర్చిపోకుండా ఉండడం మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సమాజిక వర్గానికి సంబంధించిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ 420 చోర్ హామీలను అమలు చేయాలి

అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ..

-కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన పూజ నరేందర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి సూచన తో ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 420 హామీల బాకీ కార్డులను మంగళవారం ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కానీ 420 చోర్ హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న హామీలను నెరవేర్చకుండా బాకీ పడ్డ మొత్తాన్ని ఒకే దఫలో చెల్లించాలన్నారు. అర్హులందరికీ 24 నెలల బాకీలను చెల్లించకపోతే ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పక తప్పదని, దగా కోరు పాలన విధానంతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్వ సమాజ్ అధ్యక్షుడు సుంకరి రవి, మాజీ వైస్ ఎంపీపీ ఈగ గంగాధర్, ఆర్మూర్ సొసైటీ వైస్ చైర్మన్ నర్మే నవీన్, యువజన అధ్యక్షుడు గుంజల పృథ్వీరాజ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జనపల్లి రంజిత్, సీనియర్ నాయకులు మీరా శ్రావణ్, అగ్గు క్రాంతి, ఇందూర్ విజయ్, మైనార్టీ నాయకులు అర్షద్, లతీఫ్, రహమద్ భాయ్, షైఫ్, చరణ్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## క్విడ్ ప్రోకో.. మనీ లాండరింగ్ ఆలోచనల నుంచి బయటపడితేనే జగన్ కు పీపీపీ విధానం బోధపడుతుంది : ప్రత్తిపాటి

స్వప్రయోజనాలు, నీచ రాజకీయాలకోసం పరామర్శలు.. పరిశీలనల పేరిట అమాయకుల్ని చంపేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు ..

జగన్..వైసీపీ రాక్షసమూక ఎన్ని కుట్రలు చేసినా... చంద్రబాబు తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ మహాయజ్ఞం ఆగదు



**చిలకలూరిపేట అక్టోబర్ 08 ( అఖండ భూమి న్యూస్):** తన హయాంలో రాష్ట్రంలో కల్తీ, విషపూరిత మద్యాన్ని ఏరులై పారించి, అమాయకుల చావులకు కారణమైన జగన్.. మరో పక్క తన తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికే మెడికల్ కాలేజీల నిర్మాణంపై విషప్రచారం చేస్తున్నాడు. ఐదేళ్ల తాను చేసిన దుర్మార్గాలు, పాపాలపై ఆత్మపరిశీలన చేసుకొని, ప్రజల్ని బహిరంగ క్షమాపణ కోరాకే జగన్ మనసు మెరుగై, ప్రభుత్వం ప్రజలక్షేమం తీసుకునే నిర్ణయాలు అవగతమవుతాయి. అహంకారపు పోకడలతో పరిశీలనలు.. పరామర్శలు అంటూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఆందోళనలు రేపాలనే దుర్బుద్ధితో వ్యవరిస్తానంటే పాలకులు చూస్తూ ఊరుకోరు. పోలీసుల ఆంక్షల్ని బేఖాతరు చేస్తూ పర్యటనలపేరుతో ప్రజాజీవనానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం ఉపేక్షించదు. ఈ నిజాన్ని జగన్ గుర్తించాలి. తన హయాంలో సామాన్యప్రజల్ని నోరెత్తనీయకుండా భయపెట్టిన జగన్.. నేడు అక్రమ అరెస్టులు.. ఆంక్షలు..కక్షసాధింపులని గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉంది. మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధుల్ని దుర్వినియోగం చేసిన జగన్.... ఏ ముఖంపెట్టుకొని నిర్మాణాల పరిశీలనకు వెళ్తున్నాడో, నర్సీపట్నం వైద్యకళాశాల ఎంతమేర నిర్మించాడో ప్రజలకు సమాధానం చెప్పాలి. పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు తేడా తెలుసుకోకుండా, వ్యక్తిగత ప్రయోజానాల కోసం ప్రభుత్వంపై నిందలేసే సంకుచిత రాజకీయాలు జగన్ మానుకోవాలి. ప్రైవేట్ సంస్థలకు ఎలాంటి భూకేటాయింపులు లేకుండా కేవలం వాటిని నిర్మాణానికే పరిమితం చేసినా.. కన్వీనర్ కోటా వైద్యసీట్లు పెరుగుతున్నా జగన్ ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రయోజనం కాక ఏమనుకోవాలి? పీపీపీ విధాన నిర్ణయాలు జగన్ కు బోధపడాలంటే ఆయన తక్షణమే దోపిడీ పాలసీలు.. క్విడ్ ప్రోకో.. మనీ లాండరింగ్.. షెల్ కంపెనీల ఏర్పాటు ఆలోచనల నుంచి బయటకు రావాలి.

**జగన్ కు వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యం.**

కేవలం తక్కువ కాలంలో వైద్య కళాశాలల నిర్మాణాలు త్వరితగతిన పూర్తై, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేలా, 33 ఏళ్ల తర్వాత పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి వచ్చేలా ఉన్న నిబంధనల్ని జగన్ తప్పుపట్టడం హాస్యాస్పదం. వాస్తవాలు.. ఫలితాలతో పనిలేకుండా కేవలం వ్యక్తిగత ప్రయోజనాలే అజెండాగా జగన్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపడుతున్నాడనేది వాస్తవం. చంద్రబాబు నాయకత్వంలో ఏడాదిన్నరలోనే రాష్ట్రం అభివృద్ధి.. సంక్షేమంలో పరుగులు పెట్టడం చూసి సహించలేకే జగన్.. నీచమైన ఆలోచనలతో కూటమిప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాడని ప్రజలు గ్రహించారు. ఇప్పటికీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలు.. తాము పడుతున్న కష్టాలకు జగన్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే కారణమని ప్రజలకు బోధపడినా, వాస్తవాలు గ్రహించలేని దుస్థితిలో వైసీపీ నాయకత్వం ఉంది. జగన్..వైసీపీ రాక్షసమూక ఎన్ని కుట్రలు చేసినా... చంద్రబాబు తలపెట్టిన అభివృద్ధి, సంక్షేయ యజ్ఞం ఆగదు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్..ఐటీ సంస్థ రైడెన్.. ఏఐ సాంకేతికతలో మైక్రోసాఫ్ట్ సహకారం... క్వాంటమ్ వ్యాలీ సహా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే అందుకు సజీవ సాక్ష్యం. తన దుర్మార్గాలు, పాపాలపై ఆత్మపరిశీలన చేసుకొని, ప్రజల్ని క్షమాపణ కోరకుండా జగన్ చేపట్టే కార్యక్రమాలన్నీ అభాసుపాలే. తాను ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ లో వైసీపీనేతల దుర్మార్గాలు నమోదు కావడమే అందుకు రుజువు. క్రిమినల్ పాలిటిక్స్ .. ఫేక్ ప్రచారంతో మనుగడ సాధ్యంకాదని.. ప్రజాదరణ పొందలేననే నిజాన్ని జగన్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో హితవుపలికారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మృతి పలువురు ఘన నివాళులు





**చిలకలూరిపేట అక్టోబర్ 08 ( అఖండ భూమి న్యూస్) :** స్థానిక పురపాలక సంఘం పరిధిలో శానిటేషన్ విభాగంలో అవుట్ సోర్సింగ్ కార్మికుడిగా పని చేస్తున్న పట్టణానికి చెందిన షేక్ రబ్బానీ ఆకస్మిక మృతికి మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ.మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా తదితర కూటమి పార్టీ నాయకులు నివాళులర్పించారు. షేక్ రబ్బానీ మంగళవారం అర్ధరాత్రి వచ్చిన గుండె పోటు కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ.మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా తదితర కూటమి పార్టీ నేతలు బుధవారం మృతుడి ఇంటికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ పీ శ్రీహరిబాబు మాట్లాడుతూ షేక్ రబ్బానీ మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో డ్రైవర్ గా సేవలు అందిస్తున్నారని, కారణాలేమైనప్పటికీ చిన్న వయస్సులో ఇలా మరణించటం బాధాకరమైన విషయం అని ఆ కార్మికుడి కుటుంబం దేవుడి మీద భారం వేసి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు, కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందజేసే ఆర్థిక సహాయం వెంటనే అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ లు సిహెచ్ రమణారావు. సునీత.పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్.వార్డు పరిధిలోని టీడీపీ నాయకులు వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్,ఎస్ ఎం కమల్ భాష. అమీర్ హంజా. వార్డు సెక్రటరీ షేక్ దరియవలి. సయ్యద్ హుస్సేన్, తెలుగు యువత నాయకులు షేక్ కరిముల్లా,మజారుద్దీన్ . ఐటీడీపీ మహమ్మద్ రఫీ.మస్తాన్ వలి.అబ్దుల్లా.అబ్దుల్ షుకూర్. సాదిక్,టీడీపీ పట్టణ నాయకులు నాగూర్.బాజీ.వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి.మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రౌఫ్ జన సైనా నాయకులు తోట రాజా రమేష్, సుభాని మిత్రబృందం పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సి ఐ టి యు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు, కార్మికులు,శానిటేషన్ మేస్త్రులు షేక్ ఖాదర్,రాజా కుమార్, సుబ్బారావు, సచివాలయ సెక్రెటరీలు,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉంటుంది

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్.




**అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండల అత్యవసర మండల కౌన్సిల్ సమావేశము నిర్వహించుకోవడం జరిగినది.ఈ సమావేశానికి కొండు బానే ష్,సిపిఐ తాండూర్, మండల కార్యదర్శి,అధ్యక్షత జరిగినది. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ...తాండూర్ మండల స్థానిక సంస్థల ఎన్నికలో బరిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోటీ చేస్తుందని,గతంలో అచ్చులాపూర్ నుంచి 1995లో 2021లో రెండుసార్లు ఎంపీటీసీగా గెలుపొందడం జరిగినదని గుర్తుచేశారు.రేచీని నుంచి 1988లో సర్పంచ్ గా గెలవడం జరిగినదని, కిష్టంపేట నుంచి 1995లో సర్పంచ్ గా గెలవడం జరిగినదన్నారు. చౌటపల్లి నుంచి 1981లో 1988లో రెండుసార్లు సర్పంచ్ గా ఒకసారి ఎంపీటీసీగా గెలవడం జరిగినది. ద్వారకాపూర్ నుంచి 1988లో సర్పంచ్ గా 2001లో ఎంపీటీసీగా గెలవడం జరిగినది.కొత్తపల్లి నుంచి 2001లో సర్పంచ్ గా గెలిచామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండలం నుంచి ఎంపీటీసీగా సర్పంచ్ గా వార్డు సభ్యులుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు సమావేశంలో తీర్మానం చేశామని ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో. సాలి గామ సంతోష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు.బొంతల లక్ష్మీనారాయణ సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి. నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి.మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండలం సహాయ కార్యదర్శి. పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి.కామెరా దుర్గయ్య సిపిఐ కిష్టంపేట గ్రామ కార్యదర్శి. కొండు సాయికుమార్ సిపిఐ చద్రపల్లి గ్రామ కార్యదర్శి.కుర్సింగ తిరుపతి సిపిఐ మాదారం 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి. మిట్ట శ్రీనివాస్ సిపిఐ ద్వారక పూర్ గ్రామ కార్యదర్శి.కోట మొండయ్య సిపిఐ చౌటపల్లి గ్రామ కార్యదర్శి. మీసాల సన్యాసి సిపిఐ కిష్టంపేట గ్రామ సహాయ కార్యదర్శి.ముత్తే శంకర్. గాజుల దేవయ్య. భీమేష్,కోయ సురేష్,ఎడ్ల రాజేష్,రవి,నసీర్,గొర్ల భీమన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# జీవ కోటికి సముద్ర జలమే జీవనాధారం



(అక్టోబర్ 8వ తేదీ 2025 ఉదయం 7 గంటలకు పనామా సిటీ బీచ్ సందర్శన సందర్భంగా) రాసిన వ్యాసం) మానవుడు నివసించే భూగ్రహంపై 29 శాతం మాత్రమే భూమి ఉన్నది.71 శాతం సముద్రము నీరు వుండి మిగిలినదంతా సముద్రపు నీటి ద్వారా ఆవరించబడి ఉంది. ఈ గ్రహంలో జీవులన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా సముద్రాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. కడలిని కాపాడుకోవడం అందరి బాధ్యత. జీవరాశికి రక్షణ ఆహార పంటలు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమవు జలవనరులను సమకూర్చే సముద్రాలు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి .విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించి కడలిలో పడేస్తున్నారు. మనుషుల స్వార్థం పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రంలో కలవడం వల్ల సముద్రం నీరు కాలుష్యం మై సముద్రంలో ఉన్న జీవులు అంతరించిపోతున్నాయి. సాగర జలం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు ప్రజలు విస్మరించడం పట్ల పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యత గుర్తించి మానవ వనరుల వికాసంలో సముద్ర వనరుల పాత్ర గురించి ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ప్లాస్టిక్ల వ్యర్థాలు 'డ్రైనేజీ 'చెత్త పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాలలో విచ్చల విడిగా పడేస్తున్నారు . అనేక దేశాలు పారిశ్రామిక వ్యర్థాలను నౌకలలో తరలించి సముద్రాల్లో పడేస్తున్నారు. వేల కొద్ది టన్నుల చెత్త సముద్ర గర్భంలో కలిసిపోయి కాలుష్య కారకాలు పెరిగిపోతున్నాయి. సముద్రాలలో పడేసిన ప్లాస్టిక్ భూమిలో కరగక ఈ ప్లాస్టిక్ కాలుష్యకారకంగా తయారై సముద్రంలో ఉన్న చేపలు ఇతర జీవరాసులు అంతరిస్తున్నాయి. జల కాలుష్యం అంతరిస్తున్న జీవరాశు లునీటి కాలుష్యం వల్ల జీవజాతులు అంతరించిపోవడం వల్ల జీవావరణం పర్యావరణం దెబ్బతింటుంది. సముద్రాలను రక్షించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఉదాసీనత ను నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయి. ప్రభుత్వాల చర్యలు తుతు మంత్రంగా వుండడం గమనార్హం సముద్ర రక్షణ దినోత్సవం రోజు ప్రభుత్వాలు సముద్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు ప్రపంచ సముద్ర దినోత్సవం పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి 45 దేశాలకు చెందిన ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తుంది. బ్రెజిల్ లోని రియో డిజనిరో నగరంలో 1992 ఐక్యరాజ్యసమితి సముద్రాలపై అవగాహన పెంచడానికి సదస్సును నిర్వహించింది 2008లో తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది సముద్రాలు బాగుండాలి జీవులు బాగుండాలి లిఈ ఏడాది అంతర్జాతీయ సముద్ర దినోత్సవం థీమ్ గా ఎంపిక చేశారు. ప్రభుత్వాలు 'పౌర సమాజం సముద్ర జలాల రక్షణను విస్మరిస్తునాయి. సముద్రపు నీరు కలుషితానికి గురి అవుతుంది. చాలా దేశాల్లో వ్యర్థాలను సముద్రంలో కలుపుతున్నారు సముద్రాల వల్ల అనేక రకాల ప్రయోజనాలు పర్యావరణం రక్షించబడుతుంది. బీచ్ లో వంటి నీటి వనరుల చుట్టు మన అజాగ్రత్త వల్ల కాలుష్యం పెరిగిపోతుంది దీంతో సముద్రంలోని అనేక వేల జీవరాశులు మరణిస్తున్నాయి .ప్రకృతి విపత్తులు జరిగే అవకాశం ఉంది ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడం సముద్రాల సుస్థిర అభివృద్ధి ద్వారానే ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి సాధనకు కృషి చేసే విధంగా సదస్సులు చర్చలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తారు. సముద్రం నీరు ప్రాముఖ్యత ప్రాముఖ్యత సముద్రం కనీసం 50% ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందని ఐక్యరాజ్యసమితి డాటా తెలుపుతుంది. మహా సముద్రాలు 30% కంటే ఎక్కువ కార్బన్డయాక్సైడ్ ను గ్రహిస్తాయని ఇవి గ్లోబల్ వార్మింగ్ ప్రభావం తగ్గిస్థాయిని రుజువు చేసింది. చెత్త 'మురుగు 'చమురు' లీకేజీ అవకాశం ఉంది ఈ విషయాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి. ముందు జాగ్రత్త లు తీసుకునేట్లు చైతన్య పరచడం. కలుషిత మౌతున్న సముద్రాలు సముద్రాలు ప్రపంచంలో కోట్లాది మందికి జీవనోపాధిని పౌష్టికాహారం అందిస్తూ జీవరాశుల మనుగడకు దోహద పడుతున్నాయి. ప్రపంచ పటంలో 3 వంతులకు పైగా సముద్రాలు విస్తరించి ఉన్నాయి. అయినప్పటికీ కాలక్రమేనా అవి కాలుష్యం బారిన పడుతున్నాయి. మానవుడు సముద్ర జలాలను కలుషితం చేస్తూ సముద్ర జీవుల మనుగడకు ముప్పు ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్నాడు.

సామాజిక ఆర్థిక వేత్తల ఆందోళన

ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతుంది. ప్లాస్టిక్ సంచులు ఇతర వస్తువులు పర్యావరణానికి హాని చేస్తున్నాయని అందరికీ తెలిసిన వాటి వినియోగాన్ని నియంత్రించడానికి సమగ్రమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోకపోవడం పౌరుల్లో ప్లాస్టిక్ వల్ల వచ్చే ప్రమాదాల గురించి అవగాహన లేకపోవడం ప్లాస్టిక్ వినియోగంలో ప్రపంచ మానవాళి తాను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుకునట్టుగా వ్యవహరిస్తున్నారని సామాజిక ఆర్థిక శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ శరీర నిర్మాణంలో ప్రోటిన్లు కీలకపాత్ర వహిస్తాయి. అలాంటి ప్రోటీన్లను అందజేసే సత్తా ఒక సముద్ర జీవులకే ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం సముద్రాలలో ఐదు ట్రిలియన్ మైక్రో ప్లాస్టిక్ ఉన్నాయని వీటిని సముద్ర జీవులు( చేపల వంటివి) మింగడం వాటిని మనం ఆహారంగా తీసుకోవడంతో పలువురు క్యాన్సర్ల పాడిన పడుతున్నారని వైద్య ఆరోగ్యసర్వేలు తెలియజేస్తున్నాయి. 2025 సంవత్సరం నాటికి సముద్రాలలో ప్లాస్టిక్ చేపుల నిష్పత్తి ఒకటి నిష్పత్తి1:3 గా ఉంటుందని అంచనాలు తెలుపుతున్నాయి అనేక దేశాలు వ్యర్థ జలాలను సముద్రంలోకి విచక్షణ రహితంగా వదులుతున్నాయి త్వరలో విశ్వవ్యాప్తంగా సముద్రంలో కలుస్తున్న డ్రైనేజీ వాటర్ లో 70% శుద్ధి చేయ నంధున సముద్ర జలాలు కలుషితమవుతున్నాయి .సముద్ర వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. దీనివల్ల ప్రతి ఏటా 13 మిలియన్ డాలర్ల నష్టం జరుగుతుంది. అని యు 'ఎన్' ఇ' పి అంచనా వేసింది .

ప్లాస్టిక్ వ్యర్థాల్లో భారత్ అగ్రస్థానం

ప్లాస్టిక్ వ్యర్థాలనుసముద్ర జలాల్లో పారవేస్తున్న దేశాల్లో భారత్' చైనా వాళ్లు ముందు వరసలో ఉండటం శోచనీయం. మన దేశంలో సాలీన ప్లాస్టిక్ వియోగం 15 మిలియన్ టన్నులు ఇది 2050నాటికి 20 మిలియన్ల టన్నులు అవుతంది. 2050 నాటికి సముద్ర జలాల్లోని ప్లాస్టిక్ వస్తువులను తొలగించక పోతే సముద్రాల్లో ఉండే చేపల బరువు కన్నా ప్లాస్టిక్ వ్యర్థాల బరువు ఎక్కువ ఉంటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో పశ్చిమబెంగాల్లో రోడ్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగిస్తున్నారు. వీటిపై మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది మనకన్నా అభివృద్ధిలో ఆర్థికంగా వెనకబడిన దేశాలైన బాంగ్లాదేశ్ రువాండా 'కీన్యాయలో ప్లాస్టిక్ బ్యాగుల తయారీ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాయి. ఇకనైనా సముద్ర జలాల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలను వదలడం ఆపకపోతే చేపల కన్నా ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ ఉండే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ వినియోగం మీద నిషేధం విధించాలి. పర్యావరణ హితకరమైన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వాలు ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలు చెయ్యాలి. ప్రకృతి పర్యావరణ రక్షణకు సముద్రాల రక్షణకు సమగ్రమైన చట్టాలు రూపొందించి అమలు చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడలిని కాపాడుకుంటెనే మానవ మనుగడ సాధ్యమౌతుంది అన్న వాస్తవాన్ని గ్రహించి సముద్ర జలాలను కాలుష్యం కాకుండా తక్షణ కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి. పౌరసమాజం ' మహిళా 'యువజన సంస్థలు సామాజిక సేవా సంస్థలు సముద్ర జలాల రక్షణ వినియోగం ప్రయోజనాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి. సముద్రాలు బాగుండాలి జీవులు బాగుండాలి అనేది నినాదం కాకుండా ప్రభుత్వాల విధానం కావాలని ఆశిద్దాం నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరంమాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్ పనామా సిటీ బీచ్ఫ్లోరిడా( యు ఎస్ ఏ)9440245771

అఖండ భూమి

గురువారం 09-10-2025

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై మతోన్మాదుల దాడిని ఖండించండి....




డివైఎఫ్ఐ పిలుపు...

**చౌటుప్పల్ అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** దేశ హత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై మతోన్మాది చేసిన దాడిని తప్పుపడుతూ బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, కార్యదర్శి గడ్డం వెంకటేష్ లు మాట్లాడుతూ మనువాద భావజాలం కలిగిన రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కోర్టు ఆవరణలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన గాడికి యత్నించడం సిగ్గుచేయడానికి అన్నారు. రాజ్యాంగబద్ధంగా పారి పాలన చేస్తున్నటువంటి ప్రజా ప్రభుత్వాలే ఇటువంటి మతోన్మాదులకు అండగా ఉండడం, ప్రోత్సహించడం వల్లనే దేశంలో మత విద్వేషాలు రెచ్చిపోయి, పరస్పర దాడులకు దిగుతున్నారని అన్నారు. సంగ్ పరివార్ భావజాలం వ్యాప్తి చేయడంలో, దేశంలో ఇటువంటి చర్యలు క్రమంగా జరుగుతూ ఉన్నాయని ఆరోపించారు. దేశాన్ని పరిపాలిస్తున్న మనువాద వారసులు పూర్తిగా ఈ చర్యకు బాధ్యత వహించి, పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధమైనటువంటి వ్యవస్థ పై దాడి చేయడం, భారత ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వామపక్షవాదులు, ప్రజాస్వామ్యవాదులు, మానవవాదులు, హక్కుల కార్యకర్తలు, పలు ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలకు మద్దతు ఇచ్చి, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఖయ్యూం, ఎండి సలీం, గుద్దేటి సుర్జిత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రాజశేఖర్ రెడ్డి, ఎక్క రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు....

# బీసీ రిజర్వేషన్ల విచారణ రేపటికి వాయిదా....

**హైదరాబాద్ అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9 పై స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు బుధవారం నాడు విచారణ చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు ఆసక్తిగా సాగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలు అయ్యాయి. ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ అభిషేక్ సంఘ్ పర్వవల్ ద్వారా వాదనలు వినిపించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్ యాదవ్ హైకోర్టుకు స్వయంగా హాజరయ్యారు. రిజర్వేషన్ల పెంపు బిల్లు అసెంబ్లీలో ఎప్పుడు పాస్ అయిందని హైకోర్టు ప్రశ్నించింది. 2025, ఆగస్టు 31వ తేదీన ఏకగ్రీవ తీర్మానం చేసి, గవర్నర్కు పంపినట్లు అడ్వకేట్ జనరల్ తెలిపారు. గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ల బిల్లు పెండింగ్లో ఉందా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం బిల్లు అసెంబ్లీలో పాస్ అయినప్పటికీ గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉందని అడ్వకేట్ జనరల్ న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. పిడిచినారు తరపున న్యాయవాది మాట్లాడుతూ బీసీ కోట 42 శాతం ప్రభుత్వం పెంచి ఇచ్చిందని (సుప్రీంకోర్టులో వాదనల అంశాన్ని ప్రస్తావించిన పిడిసినల్ తలుపు లాయర్లు). నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రిజర్వేషన్లను అమలు చేస్తోందని పిటిషనర్ తరపున న్యాయవాది ఆరోపించారు. 50% రిజర్వేషన్లు మించకూడదని రాజ్యాంగం చెబుతుందని అన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కలిపి రిజర్వేషన్ల సంఖ్య 65 శాతానికి చేరుతుందని స్పష్టం చేశారు. బ్రిటిష్కర్ తరపు న్యాయవాది రాష్ట్ర ప్రభుత్వం 2024లో కులకన చేసి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లు పెంచాలని ఆలోచించిందని గుర్తు చేశారు. కానీ ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను పెంచలేదని ఆరోపించారు. వారికి






2011లో కేంద్ర ప్రభుత్వం చేసిన జనగణన ఆధారంగానే రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్ ట్రైబ్స్ మాత్రమే రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని సుప్రీంకోర్టు కల్పించిందని పిటిషనర్ తరపున న్యాయవాది వాదించారు. ఇలా రిజర్వేషన్లు పెంచుకుంటూ పోతే 70 శాతానికి మించిపోతాయని అన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన అవుతుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకోవాలని ఉద్దేశం లేదని, చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఉండాలనేదే మా ఉద్దేశమని స్పష్టం చేశారు. కుల గణన ద్వారా బీసీలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచడం జరిగిందని అడ్వకేట్ జనరల్ వాదించారు. రాష్ట్రంలో బీసీల సంఖ్యకు తగ్గట్టు రిజర్వేషన్ పెంచడం జరిగిందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా న్యాయం చేయడం సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం రేపటికి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ల తరఫు వాదనల అనంతం ప్రభుత్వ తరపున యావది అభిషేక్ మను సంఘీ వాదనలు వినిపించారు. మరికొన్ని బాధలను వినిపిస్తామని పేర్కొన్నారు. నామినేషన్ వేయకుండా స్టే ఇవ్వాలని పిడిచినారులు కోరగా, స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని, రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించిందని అడ్వకేట్ జనరల్ అన్నారు. జీవో నెంబర్ తొమ్మిది పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదని వాదించారు. సమగ్ర కులకర్ణ ద్వారానే ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. బిసి ప్రత్యేక (డెడికేటెడ్) కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు, చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని ఆరోపించారు. బిల్లును ఆమోదించలేదు, తిరస్కరించలేదు, తిప్పి పంపలేదు, బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారని ఆరోపించారు. గవర్నర్ చర్యాల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేక పోతున్నాయని తెలంగాణ ప్రభుత్వ తరపు న్యాయవాది అభిషేక్ సంఘ్వి మను తన వాదనలను వినిపించారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపు మధ్యాహ్నం 2,15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. రేపు యధావిధిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెలువడనున్న నోటిఫికేషన్. రేపు ఉదయం పదిన్నర గంటలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఎన్నికల కమిషన్....

# రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన నిర్వహసితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలి









నిర్వాహసితులను కలిసిన బిజెపి నాయకులు....





**యాదగిరిగుట్ట అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం నుండి పాత గుట్ట వరకు చేపట్టిన రోడ్ల విస్తీర్ణలో భాగంగా నివాసాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాధితులను పరామర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధికి ఎప్పుడు వ్యతిరేకం కాదని అన్నారు. నిర్వాసితులకు ఎలాంటి ముందస్తు నోటీసులు అందించకుండా నివాసాలను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా ఎలా కొలతలు చేపడతారని ప్రశ్నించారు. గతంలో పట్టణంలో రోడ్ల విస్తరణ జరిగినప్పుడు బాధితుల వివరాలు నమోదు చేసుకుని, నష్టపరిహారం చెల్లించిన అనంతరం పనులను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించిన అనంతరమే విస్తరణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధితులతో కలిసి ఎమ్మెల్యే ఇల్లును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల చంద్రమౌళి, పట్టణ మాజీ అధ్యక్షులు భువనగిరి శ్యాంసుందర్, కార్యదర్శులు ఆలేటి కర్ణ, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు లంకలపల్లి శ్రీను, రంగ సత్యం, బొమ్మగాని రాజమణి, తాళ్ల భాస్కర్ రెడ్డి, సుదుగు రాజిరెడ్డి, అశోక్, బంధారపు మల్లేష్ గౌడ్, రంగ రేఖ, నల్ల వాసుదేవా రెడ్డి, బోడ సురేష్, వాల్మీకి అజయ్, బుచ్చిబాబు, ఆకుల దేవేందర్, నాగేందర్, శివరాత్రి అనిల్, రాపోలు నవీ, సంద ప్రవీణ్, వంశీ, భోగ అజయ్, తదితరులు పాల్గొన్నారు...

## మల్లికార్జున పరామర్శించిన రేవంత్ రెడ్డి....



**హైదరాబాద్ అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్ లో చేరి చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను బుధవారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని భగవంతుని ప్రార్థించారు....

## లక్ష్మణ్ కుమార్ కు పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి....

**ఆలేరు అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బేసరత్తుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారం లక్ష్మీనారాయణ మాదిగ, కందుల నరసింహారావు మాదిగ, పట్టణ అధ్యక్షులు పుల్లూరి రవికుమార్ మాదిగ, హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దారెడ్డి, సీనియర్ నాయకులు రంచర్ల నర్సింగ్ రావు మాదిగ, బైరపాక శ్రీను మాదిగ, పంగ కిషన్ మాదిగ, చింతల నాగరాజు మాదిగ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బైరపాక ఆనంద్ మాదిగ, భూపల్లి కేశవులు మాదిగ, కళ్లెం నరేష్ మాదిగ, కందుల స్వామి మాదిగ, గ్యార కుమార్ మాదిగ, సుంచు మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## టిఆర్ఎస్ ఎంఏ జిల్లా అధ్యక్షునిగా పోలపల్లి సుందర్ ఏకగ్రీవం

-జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్కిడ్ స్కూల్ క్రాంతి ఎన్నిక..

-ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తాం..

-నూతన టిఆర్ఎస్ ఎంఏ సభ్యులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ (టిఆర్ఎస్ ఎంఏ) నిజామాబాద్ జిల్లా ఎన్నికలు బుధవారం ఆర్మూర్ పట్టణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా జరిగాయి. రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ విద్యా సంస్థల సభ్యులు ఆర్మూర్ భాషిత స్కూల్ వ్యవస్థాపకుడు, కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ ఆర్కిడ్ స్కూల్ ప్రతినిధి క్రాంతి ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా, నిర్మల్ జిల్లా టిఆర్ఎస్ ఎంఏ అధ్యక్షుడు వేదం శ్రీనివాసరెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. అనంతరం పోలపల్లి సుందర్, క్రాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో మిగిలిన పదవుల భర్తీని చేపడతామని, ప్రైవేట్ పాఠశాలల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని, యాజమాన్యాల సమస్యల పట్ల దృష్టి సారిస్తామని తెలిపారు. సుందర్, క్రాంతి నాయకత్వంలో నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి, విద్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తారని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లాలోని విద్యాసంస్థల ప్రతినిధులు నూతన నాయకులకు అభినందనలు తెలిపి, సభ్యులందరూ ఏకతా, అభివృద్ధి దిశగా కట్టుబడి పని చేయాలని సంకల్పించారు.

## విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నుల పంపిణీ

-లైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ పట్టణం గాంధీనగర్ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రాజు, కోశాధికారి గోపికృష్ణ, సభ్యులు అల్జాపూర్ రాజేష్, బారెడ్ బాలాజీ రావు, మాధవరావు తదితరులు ఉన్నారు.

## నల్లగొండ జిల్లా :- ఇలా త్రిపాఠీ, నల్లగొండ జిల్లా కలెక్టర్ కామెంట్స్ :-బి!!



**నల్గొండ జిల్లా అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రేపటి నుండి నల్గొండ %ఽ% దేవరకొండ డివిజన్ నామినేషన్స్ ప్రారంభం జడ్పిటిసి 18 మండలాలు, 197 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు నామినేషన్ల స్వీకరణ ఎన్నికలపై ఫిర్యాదులు సూచనల కోసం హెల్ప్ డెస్క్ అన్ని %వీూణూ% కార్యాలయాల్లో ఏర్పాటు 100 మీటర్ల పరిధిలో మాత్రమే ప్రొసెషన్ అనుమతి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి అక్టోబర్ 11 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లకు చివరి తేదీ..

## యధావిధిగా రేపే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్..!!



**అక్టోబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రేపే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రేపు (అక్టోబర్ 09) స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లపై సుధీర్ఘ వాదనలు విన్న హైకోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. దీనిపై పిటిషనర్ల తరపు లాయర్లు రేపు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకుండా చూడాలని కోరగా హైకోర్టు పట్టించుకోలేదు. దీంతో రేపు యథావిధిగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ కానుంది...

## గొంగిడి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు....







**యాదగిరిగుట్ట అక్టోబర్ 8. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని దయ్యంబండ తండా, మంచిరోనిమామిళ్ల, బబ్లు తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన మారు 200 మంది నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గొంగిడి నిలయంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా పార్టీలో చేరిన వారిమెడలో గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పుంగలో తొక్కి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒంటెద్దు పాలన చేస్తూ, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. పాత, కొత్త నాయకత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...